Cell: 93953 85229
86887 83383
Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
hmda GHMC RERA
TC
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TAGARAM CONSTRUCTIONS DREAM TO REALITY
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867


# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 161 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 16 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## ఎవరిది తప్పు విద్యార్థుల ఆత్మహత్యలు

### తప్పిదమెక్కడో గుర్తించకుంటే తీవ్ర నష్టమే!



- ఇప్పటివరకు 19 మంది మృతి
- చిన్న కారణాలతో విద్యార్థుల ఆత్మహత్యలు
- తల్లిదండ్రులకు మిగులుతున్న కన్నీరు
- మానసిక వికాసం, మనోధైర్యం పెంచే కార్యాచరణ అత్యవసరం
- విద్యార్థుల వసతి గృహాలను మూడు పూటల తనిఖీ చేయాలి
- ముఖ్యంగా ఉన్నత చదువుల కోసం పల్లె నుంచి పట్నం బాట

**శాసనసభ/హైదరాబాద్ :** ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం ఒక ఎత్తైతే అందులో చేరి భవిష్యత్తును నిర్మించుకోవటానికి కన్న కలలు మరో ఎత్తు. ఎన్నో ఆశలతో పాఠశాల స్థాయి నుంచి ఇక్కడి వరకు వచ్చిన విద్యార్థులు స్వల్ప కారణాలు, సమస్యలతో తనువు చాలిస్తున్నారు. పిల్లల అందమైన భవిష్యత్తు ఊహించిన తల్లిదండ్రులకు వేదన మిగులుతోంది. ఇందుకు కారణం బలవన్మరణాల నివారణ చర్యలు లేకపోవడం, భద్రతా వైఫల్యమే అని తెలుస్తోంది. ముఖ్యంగా ఉన్నత చదువుల కోసం పల్లె నుంచి పట్నం బాట పడుతున్న విద్యార్థుల్లో ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. అప్పటివరకు తల్లిదండ్రులతో అల్లారు ముద్దుగా ఉంటూ విద్యాభ్యాసం సాగించిన వారు ఒక్కసారిగా వాళ్లను వదిలి చదువుల ఒత్తిడికిలోనై తనువు చాలిస్తున్నారు.

మిగతా »»2లో


## అమిత్ షా హెలికాప్టర్ లో తనిఖీలు నిర్వహించిన ఎన్నికల అధికారులు



- మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు
- హింగోలీ నియోజకవర్గంలో ప్రచారానికి వెళ్లిన అమిత్ షా
- హెలికాప్టర్ లో ఉన్న బ్యాగులు, సూట్ కేసులు సోదా అధికారులు
- ఎన్నికల సంఘానికి పూర్తిగా సహకరిస్తామన్న అమిత్ షా

2

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయండి



2

**ఢిల్లీ / శాసనసభ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫిర్యాదులు, వినతులు సమర్పించడానికి ప్రత్యేకంగా ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఫిర్యాదులు, వినతులపై రిజిస్ట్రార్ లేదా ఆపై ఉన్నతాధికారి పరిశీలించి విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడానికే ఈ మార్గదర్శకాలు జారీ చేశామని హైకోర్టు తెలిపింది.

## గాడిద...100కోట్ల మోసం

### ఏపీ,తెలంగాణలో

- డాంకీ ప్యాలెస్ పేరుతో ఫామ్.. బడా మోసం
- గాడిద పాల వ్యాపారం పేరుతో ట్రాప్
- ప్రతి సభ్యుడి నుంచి 25 లక్షల రూపాయల నుంచి కోటిన్నర వరకు వసూలు



**శాసనసభ / హైదరాబాద్ :** మార్కెట్లో గాడిద పాలకు చాలా డిమాండ్ ఉంటుంది. అయితే గాడిద పాల వ్యాపారం చేస్తే బోలెడు లాభాలు వస్తాయని కోట్లకు పడగలెత్తవచ్చని జనాలను యూట్యూబ్ వీడియోలతో మభ్యపెట్టి జాగ్రత్తగా ట్రాప్ చేసి మోసానికి పాల్పడ్డాడు ఓ కేటుగాడు.తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో గాడిద పాల వ్యాపారం పేరుతో వందల మందిని బురిడీ కొట్టించాడు.

**డాంకీ ప్యాలెస్ పేరుతో ఫామ్.. బడా మోసం**

100 కోట్లకు పైగా మోసం చేసిన ఘరానా మోసగాడి పైన ప్రస్తుతం బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు ఇంతకీ ఏం జరిగింది అంటే తమిళనాడు రాష్ట్రంలోని తిరునల్వేలి జిల్లా ముక్కుడల్ లో బాబు ఉలగనాథన్ అనే వ్యక్తి డాంకీ ప్యాలెస్ పేరుతో ఫామ్ మొదలు పెట్టాడు.

మిగతా »»2లో

## రూ.900కోట్ల

### విలువైన కొకైన్ స్వాధీనం



**ఢిల్లీ / శాసనసభ :** దేశ రాజధానిలో మాదకద్రవ్యాల గుట్టు రట్టయ్యింది. రూ.900 కోట్లు విలువచేసే 80 కిలోలకు పైగా కొకైన్ ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరు కీలక వ్యక్తులను అరెస్టు చేశారు. మరోవైపు గుజరాత్ తీరంలో నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో, నేవీ, గుజరాత్ ఏటీఎస్‌లు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 700 కిలోల మెథాంఫేటమిన్ స్వాధీనం చేసుకున్నాయి.

మిగతా »»2లో

## మోడీ కంటే రాహుల్‌ను తక్కువ చేశారు!

మిగతా »»2లో



**ఢిల్లీ / శాసనసభ :** జారండ్ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయ. తాజాగా, జారండ్ ఎన్నికల ప్రచారం కోసం వెళ్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెలికాప్టర్‌కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి క్లియరెన్స్ రాకపోవడంపై ఆ పార్టీ తీవ్రంగా స్పందించింది.

## రైతులకు గుడ్‌న్యూస్

### కుటుంబ సర్వే తర్వాత స్మార్ట్ కార్డులు



**శాసనసభ / హైదరాబాద్ :** అన్నదాతలకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. త్వరలోనే రైతు భరోసా మొదటి విడత నిధులు జమచేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్‌లో రైతుల కోసం రూ.72 వేల కోట్ల నిధులు వెచ్చించామని చెప్పారు.శుక్రవారం నిర్మల్ జిల్లాలోని భైంసాలో మహారాష్ట్ర ఎన్నికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు ఇస్తూ పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు.

మిగతా »»2లో

## ఇప్పుడు కొడంగల్ తిరగబడ్డది..

### రేపు తెలంగాణ తిరగబడతది..

### రేవంత్‌ను హెచ్చరించిన కేటీఆర్




**శాసనసభ / హైదరాబాద్ :** ఇప్పుడు కొడంగల్ తిరగబడ్డది.. రేపు తెలంగాణ తిరగబడతది అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.మేం అధికారంలోకి వచ్చాన నిన్ను ఏం చేయాలో మాకు తెలుసు అని రేవంత్‌ను హెచ్చరించారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతులతో ములాఖత్ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు, సిగ్గులేకుండా రాజకీయ రంగు పులిమి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారు రేవంత్ రెడ్డి. అరెస్టు అయిన వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు ఉన్నారు. రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలు పెట్టారు. కొడంగల్ ఎస్సై, సీఐ, వికారాబాద్ ఎస్పీ కలిసి మూడు గంటల పాటు కొట్టారు. బాధితుల కాళ్లు చేతులు కమిలిపోయి ఉన్నాయి. మెజిస్ట్రేట్ ముందు మిమ్మల్ని కొట్టినట్టు మీరు చెప్తే మళ్లీ కొడుతాం..మీ ఇంటోళ్లను కూడా కొడుతామని హెచ్చరించారట.అమానవీయంగా,క్రూరంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

మిగతా »»2లో

## పేదలకు గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం..

### ఇల్లు కట్టిస్తాం



మిగతా »»2లో



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 15 :** టీటీడీ చైర్మన్ బి.అర్. నాయుడు పై నిరాధార ఆరోపణలు చేసిన పోసాని కృష్ణ మురళి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఏసీపీ కే.పి.వి రాజు,సి ఐ బొల్లం సత్యనారాయణ లకు ఫిర్యాదు చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్,టీవీ5 ప్రతినిధి సూరమోని సత్యనారాయణ.

## కేసీఆర్‌ను కేటీఆరే నిర్బంధించారు: మహేశ్ కుమార్ గౌడ్ సంచలనం



**శాసనసభ / హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, గత ప్రభుత్వంపై,తీవ్ర విమర్శలు చేశారు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముమ్మాటికి అవకతవకలు జరిగాయని..బాధ్యులుపై చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, ఏడాది కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. ఫార్మాసిటీ ఒక చోట ఉండకూడదనే వికేంద్రీకరణ చేశామన్నారు.లగచర్లలో భూమిలేనివారు అధికారులపై దాడి చేశారన్న మహేశ్ కుమార్ గౌడ్.. కేటీఆర్ ఉద్దేశపూర్వకంగా దాడి జరిపించాడని ఆరోపించారు. ఫార్ములా కారు రేసులో చేసిన తప్పేంటో కేటీఆర్‌కు తెలుసని.. ఆయన తప్పు చేశాడని ఫీలవుతున్నాడు కాబట్టే.. జైలుకు పోతా అంటున్నారన్నారు. కేసీఆర్ ఫ్యామిలీని జైలుకు పంపడం లేదేంటని ప్రజలు అడుగుతున్నారని చెప్పారు.బీఆర్ఎస్ హయాంలో అవినీతి అధికారులపై పద్ధతి ప్రకారం చర్యలుంటాయని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రతిపక్ష హోదా ఉన్నప్పటికీ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏడాదిగా బయటకు రావడం లేదన్నారు. ఆయన ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. కేసీఆర్‌ను కేటీఆర్ నిర్బంధించారని ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ కంటే తాము 9 నెలల్లో ఎక్కువ చేశామని చెప్పారు.నిర్బంధ పాలన నుంచి ప్రజాపాలన తీసుకొచ్చామన్న మహేశ్ కుమార్ గౌడ్.. అందుకే బీఆర్ఎస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజలు కోరినట్లు పాలన సాగుతోంది కాబట్టే.. విజయోత్సవాలు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు సోషల్ మీడియాను మితిమీరి వినియోగిస్తూ.. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.హైడ్రా అనేది హైదరాబాద్ నగరానికి వరమని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆక్రమణలకు గురైన చెరువులు, కాలువలను పూర్తిగా బాగు చేస్తే.. వయనాడ్‌లో చోటు చేసుకున్న ఉపద్రవాలు ఇక్కడ వచ్చే అవకాశం ఉండదన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. మూసీ ప్రక్షాళన అవసరమని పేర్కొన్నారు. పేదలెవరూ నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం పునరావాసచర్యలు తీసుకుంటుందన్నారు.

## మరో వివాదంలో మల్లారెడ్డి: నమ్మితే రూ. 14 కోట్లు ఎగ్గొట్టారంటూ వృద్ధ రైతు ఆవేదన



**శాసనసభ / హైదరాబాద్ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మరో భూ వివాదంలో చిక్కుకున్నారు. మల్లారెడ్డిపై ఓ రైతు సంచలన ఆరోపణలు చేశారు. దగ్గరి చుట్టమే కదా అని నమ్మితే..మల్లారెడ్డి తనను నమ్మించి గొంతు కోశారని దోమలగూడకు చెందిన 87 ఏళ్ల వృద్ధ రైతు కళ్లెం నర్సింహా రెడ్డి మీడియా ముందు వాపోయారు. మల్లారెడ్డి నుంచి తనకు రావాల్సిన డబ్బులను ఇప్పించాలని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ వేదికగా తెలంగాణ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట మండలంలోని యాడారంలో సర్వే నంబర్ 249, 250లో తనకు 23.26 ఎకరాల భూమి ఉందన్నారు రైతు కళ్లెం నర్సింహారెడ్డి. అందులో 9.29 ఎకరాలను రూ.21.88 కోట్లకు కొనేందుకు తనతో మల్లారెడ్డి ఎంఓయూ చేసుకున్నట్లు చెప్పారు. అనంతరం విడతల వారీగా రూ.8.03 కోట్లు చెల్లించినట్లుగా తెలిపారు.ఇక, మిగతా రూ.14 కోట్లు తర్వాత ఇస్తానని నమ్మించి భూమిని సీఎంఆర్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుపై మల్లారెడ్డి జూన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని నర్సింహారెడ్డి తెలిపారు. ఆ తర్వాత మిగిలిన రూ.14 కోట్లకు చెక్కులు ఇవ్వగా అవి బౌన్స్ అయినట్లుగా చెప్పారు. 40 రోజులుగా ఆ డబ్బులు అడిగితే మల్లారెడ్డి స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరతానని చెప్పారు. కాగా, మాజీ మంత్రి మల్లారెడ్డి ఇప్పటికే పలు భూ వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే.

### పేదలకు గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం.. ఇల్లు కట్టిస్తాం: చంద్రబాబు

పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల భూమి ఇచ్చి ఇళ్లు కట్టించి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డిసెంబరులో లక్ష ఇళ్లలో గృహ ప్రవేశాలు చేసేలా కార్యాచరణ చేస్తున్నామన్నారు.ఒకే రోజు అన్ని పనులు చేస్తామని తమ ప్రభుత్వం చెప్పటం లేదని అన్నారు. నక్కపల్లి, కొప్పర్తి తదితర పారిశ్రామిక జోన్‌లకు రూ.10వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు.”ఎప్పుడూ జరగని విధ్వంసం రాష్ట్రంలో జరిగింది. అధికారులు, వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయి. ప్రతీ వ్యవస్థను ఇప్పుడు గాడిలో పెడుతున్నాం. మొత్తం బడ్జెట్ రూ.2.94లక్షల కోట్లు.. గతేడాది కంటే ఎక్కువ. ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఒక మంచి బడ్జెట్‌ను తీసుకురాగలిగాం. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలగకుండా పట్టుదలతో కృషి చేస్తున్నాం. ఒక మంచి ప్రభుత్వం వల్ల ప్రజల జీవితాలు ఎలా మారాయనేది ఆలోచించాలి” అని చంద్రబాబు అన్నారు.

## స్పోర్ట్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రౌండ్ ను స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అభివృద్ధి చేస్తం

### పాల్గొన్న కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్





**శాసనసభ / హైదరాబాద్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిఖ్ విలేజ్ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే తో కలిసి దోభి ఘాట్ గ్రౌండ్ ను పరిశీలించిన రవాణా,బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్. కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్, తిరుమలగిరి తాసిల్దార్ అశోక్ కుమార్, కంటోన్మెంట్ అధికారులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చాలా కాలంగా ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలని డిఫెన్స్,రాష్ట్ర ప్రభుత్వం కోఆర్డినేట్ చేసుకొని ఎలివేటర్ కారిడార్ పై వేగవంతంగా అడుగులు ముందుకు వేసింది.ఇక్కడి ఏరియా పైన గత పార్లమెంటు సభ్యుడుగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కి అవగాహన ఉంది.ఈ ప్రాంతానికి సంబంధించి అభివృద్ధికి గణేష్ మంచి పాత్ర పోషిస్తున్నారు.ఎలివేటర్ కారిడార్ కి శంఖు స్థాపన చేసుకున్నాం.మారెడ్ పల్లి వరకు మెట్రో అనుసంధానం ఉంది.దానిని ఎలివేటర్ కారిడార్ లో భాగంగా రోడ్డు,హైవే, మెట్రో ఒకేసారి నిర్మాణం జరుగుతుంది. మారేడు పల్లి నుండి అల్వాల్ పై వరకు ఎలివేటర్ కారిడార్ తో మెట్రోలింక్ అయి ఉంటే ట్రాఫిక్ లేకుండా ఇబ్బందులు ఉండవు.రవాణా పరంగా ఎలివేటర్ కారిడార్ ఉపయోగపడుతుంది.స్థల సేకరణ లో భాగంగా స్థలం బదులు నిధులు సెంట్రల్ లో వేస్తే ఏం ప్రయోజనం ఉండదు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ,రోడ్లు ఇతర అభివృద్ధి జరుగుతుంది.ఈ గ్రౌండ్ లో ఫుట్ బాల్ ఆటగాళ్ళు ఎంతోమంది వచ్చారు.ఈ గ్రౌండ్ ను స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అభివృద్ధి చేస్తం.ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ పెడుతుంది. సికింద్రాబాద్ లో ఈ గ్రౌండ్ క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా మరింత అభివృద్ధి చేస్తంఅన్ని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎవరికైనా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ రాకపోతే సంబంధిత అధికారికి విజ్ఞాపన చేయండి.కంటోన్మెంట్ ఏరియా లో కూడా తిరుమలగిరి తాసిల్దార్ కార్యాలయ లో పెట్టినాం.ప్రజా పాలన ఏర్పడి సంవత్సరం అయినా సందర్భంగా వార్షికోత్సవఉత్సవాలు జరుపుకుంటున్నాం. ఎలివేటర్ కారిడార్ ఎంత పెద్దగా పెట్టుకుంటే అంత మంచిది.మా ప్రభుత్వం బ్రాడ్ వే లో తీసుకుంది.రోడ్డు కోసం 200 ఫిట్లు తీసుకుంటే వాళ్ళకి ఏం చేయాలనేదానిపై ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకుపోయాం.ఇదే ఆ ప్రాంత ప్రజలకు అభివృద్ధికి సంబంధించిన అంశం.ఈటెల రాజేందర్ కి విజ్ఞప్తి అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజకీయాలు వద్దు.రాజేందర్ గతంలో మంత్రి గా చేశారు .వారికి అన్ని తెలుసు,గచ్చిబౌలి లో ఉన్న అభివృద్ధి ఇక్కడ కంటోన్మెంట్ ఏరియా లో లేదు..అభివృద్ధి జరుగుతుంది దానిని అడ్డుకోవద్దు.ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు ప్రాసెస్ నడుస్తుంది.గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు.తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కుల సర్వే లో మేము బ్యాంక్ అకౌంట్ అడగడం లేదు.మేము బ్యాంక్ అకౌంట్ ఉందా లేదా అని మాత్రమే అడుగుతున్నాంఅని అన్నారు.కులం అవసరం లేదు చెప్పం అనుకుంటే 999 ఆప్షన్ ఉంది.ఈ సర్వే ఎవరికి వ్యతిరేకం కాదు .సర్వే జీవో నెంబర్ 10 ద్వారా ప్రభుత్వం సేకరిస్తుంది. ఎవరైనాఎన్యుమరెటేర్స్ ను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం..అర్హత ఉన్నవా రందరికీ న్యాయం చేస్తాం.ఇప్పటికీ 30 శాతం సర్వే పూర్తయింది.భవిష్యత్ లో ఈ వర్గాలకు న్యాయం జరగాలని గొప్ప ప్రణాళిక తో ముందుకు పోతున్నాం.ఫిబ్రవరి 4 కేబినెట్ నిర్ణయం తీసుకుంది.16 అసెంబ్లీ లో తీర్మానం చేశాం.గతంలో కుల గణన సర్వే కు నిరసనలు చేసినవారు ఇప్పుడు ఎక్కడ చేయడం లేదు.. స్వాగతిస్తున్నారు.కుల సంఘాల నాయకులు మీ కులాలకు అవగాహన కల్పించడం.సర్వే ద్వారా సామాజిక రుగ్మతలు తొలగించవచ్చు.మేము నిరసనలకు ఎక్కడ వ్యతిరేకించడం లేదు.మీరు నిరసనలు తెలుపుకోవచ్చు..చట్టాన్ని చేతిలో తీసుకుంటే చట్టం తన పని తాను చేసుకుపోతుంది.సర్వే ద్వారా ఎలాంటి అపోహ లేదు,రాజకీయ కుట్ర చేసేవారు ఇలాంటి అపోహలు క్రియేట్ చేస్తున్నారు.సర్వే వల్ల ఏ పథకం కట్ కాదు..కొత్త పథకాలు వస్తాయి అన్నిమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు..

## అమిత్ షా హెలికాప్టర్ లో తనిఖీలు నిర్వహించిన ఎన్నికల అధికారులు

మహారాష్ట్రలో నవంబరు 20న ఎన్నికలు జరగనుండగా, నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెలికాప్టర్ ను ఎన్నికల సంఘం అధికారులు తనిఖీ చేశారు. అమిత్ షా ఇవాళ హింగోలీ నియోజకవర్గంలో ప్రచారానికి వెళ్లారు.అయితే, హెలీప్యాడ్ వద్దకు వెళ్లిన ఎన్నికల అధికారులు అమిత్ షా ఉపయోగిస్తున్న హెలికాప్టర్ లో నిశితంగా సోదాలు చేశారు. హెలికాప్టర్ లో ఉన్న బ్యాగులను, సూట్ కేసులను, ఇతర సరంజామాను సోదా చేశారు. ఈసీ నియమావళిని అనుసరించి ఈ తనిఖీ కార్యక్రమం మొత్తాన్ని వీడియో తీశారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని అమిత్ షా స్వయంగా వెల్లడించారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగాలని బీజేపీ కోరుకుంటుందని, ఎన్నికల సంఘం నియమావళి పట్ల తమకు గౌరవం ఉందని అమిత్ షా తెలిపారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలిపేందుకు ఎన్నికల వ్యవస్థకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## రైతులకు గుడ్‌న్యూస్: కుటుంబ సర్వే తర్వాత స్మార్ట్ కార్డులు

పదేళ్లలో గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.గత ప్రభుత్వం పదేళ్లలో కొత్తరేషన్ కార్డులు,పెన్షన్‌లు ఇవ్వలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం ప్రతిపక్షాల అభిప్రాయాలను స్వీకరించి అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ ముందు కెళ్తోందన్నారు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఐదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే తర్వాత బహుళ ప్రయోజనాలు అందించే స్మార్ట్‌కార్డులు అందిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు కులగణన సర్వేకు సహకరించాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఒక్కసారి మాట ఇస్తే మడమతిప్పదన్నారు. రాహుల్ గాంధీ దేశ ప్రధాని కాగానే తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దు తామన్నారు. మరోవైపు, వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి ఘటనలో ఎంతటివారున్నా..శ్రీనివాస్ రెడ్డి స్పష్టం రాష్ట్ర ప్రభుత్వ పరంగా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. అంతకముందు భైంసాలోని విశ్రాంతి భవనంలో స్థానిక సమస్యలపై అధికారులతో సమీక్షించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

## గాడిద...100కోట్ల మోసం ఏపీ, తెలంగాణలో

**గాడిద పాల వ్యాపారం పేరుతో ట్రాప్**

లీటరు గాడిద పాలను 1600 రూపాయల నుంచి 1800 రూపాయలకు కొనుగోలు చేస్తానని ప్రచారం చేశాడు. తనకు భారీగా ఆర్డర్లు వస్తున్నాయని కానీ డిమాండ్ కు తగినట్టుగా సరఫరా చేయలేక పోతున్నానని ఎవరైనా తనకు గాడిదను సప్లై చేస్తే తీసుకుంటానని నెలకు లక్షన్నర వరకు ఆదాయం వస్తుందంటూ యూట్యూబ్ ఛానల్ వీడియోలతో జనాలను నమ్మించాడు.

**ఏపీ, తెలంగాణతో పాటు కర్ణాటక, తమిళనాడు వాసుల నిలువుదోపిడీ**

ఇక ఇది నిజమని నమ్మి జనాలు లక్షల్లో డబ్బులు గాడిదలను కొనడానికి పంపించారు. డాంకీ సెమినార్లు కూడా నిర్వహించి ఏపీ, తెలంగాణతో పాటు కర్ణాటక, తమిళనాడు కు చెందిన పలువురిని ట్రాప్ లో వేసుకున్నాడు. గాడిదల పాలు గంటకు మించి నిల్వ ఉండవని వాటిని భద్రపరిచేందుకు హై కెపాసిటీ ఫ్రీజర్లు కావాలని అదనంగా 75000 నుంచి లక్షన్నర వరకు మళ్ళీ కాజేశాడు.

**ప్రతి సభ్యుడి నుంచి 25 లక్షల రూపాయల నుంచి కోటిన్నర వరకు వసూలు**

సభ్యత్వం పేరుతో మరో ఐదు లక్షలు గాడిదల వైద్యం కోసం ఒక వెటర్నరీ డాక్టర్ను చూపించి అతనికి ఫీజుల పేరుతో మరో 50,000 సభ్యుల నుండి కాజేశాడు. ప్రతి సభ్యుడి నుంచి 25 లక్షల రూపాయల నుంచి కోటిన్నర వరకు వసూలు చేసిన కేటుగాడు ఆపై ప్లేట్ ఫిరాయించాడు. దీంతో లబోదిబోమనడం బాధితుల వంతు అయింది.

**న్యాయం కావాలని బాధితుల డిమాండ్**

ఇక ఉలగనాథన్ తోపాటు అతనికి సహకారాన్ని అందించిన గిరి సుందర్, సోనిక్, బాలాజీ, డాక్టర్ రమేష్ అనే వ్యక్తుల పైన పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వంద కోట్ల కుంభకోణానికి పాల్పడిన వారిని అరెస్ట్ చెయ్యాలని కోరుతున్నారు.

## మోడీ కంటే రాహుల్‌ను తక్కువ చేశారు!

**బీజేపీపై విమర్శలు గుప్పించింది.**

ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీకి ప్రథమ ప్రాధాన్యం ఇచ్చి, రాహుల్ గాంధీకి ఇవ్వకపోవడంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. అసలు ఎన్నికల ప్రచారంలో లెవల్ ప్లే ఉండాలని, ఒకరి కంటే మరొకరిని తక్కువ లేదా ఎక్కువ చేసి చూడకూడదని చెప్పుకొచ్చింది. అందువల్ల ఈ విషయంలో ఈసీ జోక్యం చేసుకుని లెవల్ ప్లే సరిగ్గా ఉండేలా చూడాలని కోరింది.గాంధీని తక్కువ చేసే ప్రయత్నం జరిగిందని, అందుకే ఆయన జారండ్ ఎన్నికల ప్రచారం ఆలస్యం అయ్యిందని కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. జారండ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించడానికి, ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడానికి రాహుల్ గాంధీ అన్ని అనుమతులు పొందారని పేర్కొంది. ముందే నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం, మహాగామా అసెంబ్లీ నియోజవర్గంలో ప్రసంగించిన తరువాత రాహుల్ గాంధీ మధ్యాహ్నం 1.15 గంటలకు ఇతర ప్రాంతాల ప్రచారానికి వెళ్లాల్సి ఉందని తెలిపింది.కానీ, రాహుల్ గాంధీ హెలీకాప్టర్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇవ్వలేదు. సమీపంలో ఇతర నాయకుల (ప్రధాని మోడీ) ప్రోటోకాల్ ఉన్న కారణంగా, నో-ఫ్లై జోన్ పరిమితి విధించారు. దీని వల్ల రాహుల్ గాంధీ కార్యక్రమాలు ఆలస్యం కావడం లేదా రద్దు కావడం జరిగింది. ఇది ఏమాత్రం సమంజసంగా లేదు. ఒకవేళ ఇలాంటి పరిస్థితిని అనుమతిస్తే, అధికారంలో ఉన్న వాళ్లు ఈ ప్రోటోకాల్‌ను తమకు అనుకూలంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ పేర్కొంది.ప్రతిపక్ష నాయకుల ఎన్నికల ప్రచారానికి అడ్డంకి ఏర్పడుతుంది. కనుక ఈ విషయంలో ఈసీ కలుగజేసుకుని లెవల్ ప్లే సరిగ్గా ఉండేలా చూడాలని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎన్నికల సంఘానికి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రధాని మోడీ కంటే రాహుల్ గాంధీ ఏం తక్కువ? అని ప్రశ్నించారు.ఇది ఇలావుండగా, ప్రధాని నరేంద్ర మోడీ ప్రయాణించాల్సిన ఎయిర్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక సమస్య ఏర్పడింది. జారండ్‌లో ఎన్నికల ప్రచారం ముగించుకుని తిరిగి బయల్దేరే సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో.. ఆయన 2 గంటల తర్వాత మరో విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ జారండ్‌లోని రెండు ప్రాంతాల్లో జరిగిన సభల్లో పాల్గొని ప్రసంగించారు. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు.

## ఎవరిది తప్పు విద్యార్థుల ఆత్మహత్యలు

ఆత్మహత్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు : విద్యార్థుల వసతి గృహాలను మూడు పూటల తనిఖీ చేయాలి. బాలికల వసతి గృహాల్లో పర్యవేక్షకుల సంఖ్య పెంచి నిరంతరం నిఘా పెట్టాలి.హాస్టల్ గదుల్లో విద్యార్థినులను ఒంటరిగా ఉండనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ప్రధానంగా తీసుకోవాల్సిన చర్య ఏంటంటే సీలింగ్ ఫ్యాన్లను తొలగించి వాటికి బదులుగా పెడస్టర్, గోడ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలి.కౌన్సెలింగ్ ఇచ్చేవారి సంఖ్య పెంచాలి.విద్యార్థులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు వారిని తరచూ పలకరించాలి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోవాలి.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయండి: హైకోర్టు

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్‌లో రంగారెడ్డి జిల్లా జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1 ఫ్లాట్ రిజిస్ట్రేషన్ చేయకపోవడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ ఎన్.వి శ్రవణకుమార్ విచారణ చేపట్టారు. ‘అక్టోబరు 11న ఫ్లాట్ రిజిస్ట్రేషన్ చేయాలంటే సబ్ రిజిస్ట్రార్, కార్యాలయం సిబ్బంది ముడుపులు డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి పిటిషనర్ ఫోన్‌లోని వాట్సాప్ సంభాషణను పరిశీలించాలి’ అని పిటీషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు లక్ష్మణ్ రెడ్డి, సాయిలతో పాటు డాక్యుమెంట్ రైటర్ రూ.2 లక్షలు డిమాండ్ చేశారన్నారు.హైకోర్టు ఆదేశాల మేరకు కోర్టుకు హాజరైన జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వివరణ ఇస్తూ రిజిస్ట్రేషన్‌కు పిటిషనర్ ఎలాంటి దరఖాస్తును సమర్పించలేదన్నారు. డాక్యుమెంట్ సమర్పించలేదని, అందువల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టలేదనడానికి ఎలాంటి ఆధారాలు లేవని, ఇది వాస్తవదూరమని తెలిపారు. పిటిషనర్ చెబుతున్న అక్టోబరు 11న తాను సెలవు పెట్టానని, 10న జిల్లా రిజిస్ట్రార్ ధ్రువీకరించిన సర్టిఫికెట్‌ను సమర్పించారు. ఈ వాదనలను విన్న న్యాయమూర్తి పిటిషనర్ తాజాగా సమర్పించే డాక్యుమెంట్‌ను పరిశీలించి వారంలోగి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు పనుల మీద వచ్చే వారి కోసం ఫిర్యాదు విభాగం ఏర్పాటు చేయాలని ఇది వరకే మార్గదర్శకాలు ఇచ్చామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు స్టాంపులు రిజిస్ట్రేషన్లశాఖ కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలను కింది స్థాయి అధికారులు అమలు చేయడంలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు

## ఇప్పుడు కొడంగల్ తిరగబడ్డది.. రేపు తెలంగాణ తిరగబడతది.. రేవంత్‌ను హెచ్చరించిన కేటీఆర్

ఒసామా బిన్ లాడెన్ లాంటి తీవ్రవాదుల కోసం ఎలా ఆపరేషన్ చేస్తారో.. అలా లగచర్లలో ఇంటింటి తలుపులు పగులగొడుతూ.. కొందరు ప్రయివేటు వ్యవక్తులు బూతులు మాట్లాడుతూ దాడులకు పాల్పడ్డారు. పిల్లలను భయభ్రాంతులకు గురి చేశారు. రేవంత్ రెడ్డి ఒకటి గుర్తు పెట్టుకోవాలి.. ఈ భూమ్మీద ఎవరూ కూడా శ్వాతం కాదు.. నీ పదవి ఐదేండ్లు మాత్రమే. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే రేపోఎల్లుండో తీసేస్తే దిక్కు లేదు నీకు. ఒకటే గుర్తు చేస్తున్నా.. నీవు రాజు, చక్రవర్తివి కాదు. ఒకటి మాత్రం పక్కా ఎస్సీ, ఎస్టీ, బీసీ సన్నకారు రైతుల భూములు గుంజుకుంటా.. మా అల్లుడికి ఫార్మా కంపెనీ పెట్టిస్తా అంటే తెలంగాణ సమాజం తిరగబడితది.. ఇప్పుడు కొడంగల్ మర్లబడ్డది.. రేపు తెలంగాణ మర్లబడతది అని కేటీఆర్ హెచ్చరించారు.మేం అధికారంలోకి వచ్చాక నిన్ను ఏం చేయాలో మాకు తెలుసు. ఇవాళ జైల్లో పెట్టిన 21 మంది కుటుంబాల ఉసురు నీకు తప్పకుండా తగలుతది. బాధిత రైతులకు, వారి కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటది. బెయిల్ కోసం న్యాయ పోరాటం చేస్తాం. రాఘవేంద్ర యాదవ్ అనే ప్రభుత్వ ఉద్యోగిని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. రేవంత్ మెడలు వంచి అతనికి ఉద్యోగం ఇప్పిస్తాం.. అవసరమైతే సుప్రీంకోర్టు దాకా వెళ్తాం. నీ ఉద్యోగం పోనివ్వం. తిరుపతి రెడ్డి దౌర్జన్యాలకు భయపడొద్దు.. ధైర్యంగా ఉండండి.. ప్రజాస్వామ్యబద్ధంగా కొట్లాడుదాం. న్యాయ స్థానాల్లో పోరాటం చేసి బయటకు తీసుకువస్తామని భరోసా ఇచ్చామని కేటీఆర్ తెలిపారు.

## రూ.900కోట్ల విలువైన కొకైన్ స్వాధీనం

అంతర్జాతీయ డ్రగ్ ముఠాకు చెందిన ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వీరంతా ఇరాన్ పౌరులుగా గుర్తించారు.భారీ స్థాయిలో డ్రగ్స్‌ను పట్టుకోవడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. డ్రగ్ రాకెట్లపై వేట కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా అధికారుల ఆపరేషన్లను ప్రశంసించిన ఆయన.. మాదకద్రవ్యాల రహిత భారత్ నిర్మాణంలో ఇదో కీలక పురోగతి అన్నారు. ఢిల్లీలో పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.900 కోట్లు ఉంటుందన్నారు. ఢిల్లీలో ఈ స్థాయిలో మాదకద్రవ్యాలు సీజ్ చేయడం ఇటీవల ఇదే తొలిసారి.

# లివర్‌ను క్లీన్ అండ్ హెల్తీగా ఉంచే సూపర్ ఫుడ్స్

లివర్ మన శరీరంలో ముఖ్యమైన అవయవం, ఇది టాక్సిన్లను తొలగించడం, న్యూట్రియంట్‌లను నిల్వ చేయడం, మరియు జీర్ణక్రియలో సహాయపడడం వంటి అనేక కీలక పనులను నిర్వహిస్తుంది.

అయితే, అనారోగ్యకరమైన జీవనశైలి, అధికంగా ప్రాసెస్డ్ ఆహారం తీసుకోవడం వల్ల లివర్ పనితీరు దెబ్బతింటుంది. అందుకే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచడానికి మరియు శుభ్రపరిచేందుకు కొన్ని ప్రత్యేక ఆహారాలు అవసరం.



**1. సిట్రస్ ఫలాలు :** నిమ్మకాయ వంటి సిట్రస్ ఫలాల్లో విటమిన్ C ,యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి లివర్‌లో శోషించబడిన విష పదార్థాలను క్లీన్ చేస్తాయి. రోజూ ఓ గ్లాస్ నిమ్మరసం తాగితే లివర్ పనితీరును మెరుగుపరచవచ్చు.

**2. గ్రీన్ టీ :** గ్రీన్ టీలో కేటెచిన్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి లివర్ సురక్షితంగా ఉండేందుకు సహాయపడతాయి. రోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం లివర్ ఫ్యాట్ తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

**3. వెల్లులి :** వెల్లులి లివర్ ఎంజైములను యాక్టివేట్ చేయడంలో సహాయపడుతుంది.దీనిలోని అలిసిన్,సెలెనియం వంటి సంయోగాలు లివర్ డిటాక్సిఫికేషన్ ప్రాసెస్‌లో కీలకంగా ఉంటాయి.

**4. ఆవా ఆకులు :** పాలకూర, ముల్లంగి ఆకులు వంటి ఆవా ఆకుల్లో యాంటీఆక్సిడెంట్లు, బీటా-కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి లివర్‌ను రక్షించడంలో సహాయపడతాయి. ఆవా ఆకులు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తాయి . టాక్సిన్లను తొలగిస్తాయి.

**5. ఆవకాయల నూనె :** ఆవకాయల నూనె శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడంలో , లివర్ ఫంక్షన్‌ను మెరుగుపరచడంలో కీలకంగా ఉంటుంది. రోజూ ఈ నూనె వినియోగం లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది.

**6. కూరగాయలు :** ఆవాల గింజలలో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇవి లివర్ డిటాక్సిఫికేషన్‌ను గణనీయంగా ప్రోత్సహిస్తాయి. అలాగే, బ్రోకోలీ, కాలిఫ్లావర్ వంటి కూరగాయలు లివర్‌కు చాలా మంచివి.

**7. ఆపిల్ :** ఆపిల్‌లో పెక్టిన్ అనే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌ను టాక్సిన్ల నుంచి శుభ్రపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి రోజు ఆపిల్ తినడం లివర్ ఆరోగ్యానికి మంచిది.

**8. బీట్‌రూట్ :** బీట్‌రూట్‌లో నైట్రేట్లు ,యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తాన్ని శుభ్రపరచడంలో మరియు లివర్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**9. వాల్‌నట్స్ :** వాళ్‌నట్స్‌లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి లివర్ శక్తిని పెంచుతాయి మరియు టాక్సిన్లను తొలగిస్తాయి.

లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మెరుగుపర్చడం చాలా ముఖ్యం. పై పేర్కొన్న ఆహారాలను చేర్చడం ద్వారా లివర్‌ను హెల్తీగా ఉంచుకోవచ్చు. ఒకవేళ సమస్యలు ఉంటే, తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

# డయాలసిస్ ఎవరికి చేస్తారో తెలుసా..?

## ఇది చేయకపోతే ఏం జరుగుతుందో తెలుసా

మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలోని రక్తం నుంచి టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను ఫిల్టర్ చేయడం కిడ్నీల ప్రధాన పని.శరీరం నుంచి ఈ వ్యర్థ పదార్థాలను మూత్రం రూపంలో తొలగించడం కూడా దీని బాధ్యత. ఇలాంటి పరిస్థితుల్లో కిడ్నీలు పనిచేయడం మానేస్తే శరీరంలో టాక్సిన్స్, వ్యర్థపదార్థాలు పేరుకుపోయి అనేక రోగాలకు కారణమవుతాయి. నేటి అనారోగ్య జీవనశైలి వల్ల చాలా మంది కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. మధుమేహం, అధిక రక్తపోటు మూత్రపిండాల వైఫల్యానికి ప్రధాన కారణాలు. ఇది కిడ్నీ వ్యాధి, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి సమస్యలను కలిగిస్తుంది. ఒకవేళ మూత్రపిండాలు విఫలమైతే, డయాలసిస్ ద్వారా రక్తాన్ని శుభ్రపరచడం జరుగుతుంది. దీనిని శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడానికి ఉపయోగిస్తారు. కిడ్నీ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో, డయాలసిస్‌కు సంబంధించిన ఇతర వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

**డయాలసిస్ అంటే ఏమిటి..? :** శరీరంలోని మూత్రపిండాల ప్రధాన విధి రక్తాన్ని ఫిల్టర్ చేయడం, శరీరంలోని వ్యర్థాలను తొలగించడం. కొన్ని సందర్భాల్లో మూత్రపిండాల వైఫల్యం సంభవిస్తుంది. అటువంటి క్లిష్ట పరిస్థితిలో డయాలసిస్ అవసరం అవుతుంది. డయాలసిస్ అనేది శరీరం నుండి రక్తాన్ని తీసివేసి, యంత్రం ద్వారా రక్తాన్ని శుభ్రపరచి, తిరిగి శరీరానికి చేరవేసే పద్ధతి.

**డయాలసిస్ ఎవరి కోసం చేస్తారు? :** కిడ్నీ ఫెయిల్యూర్, ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ ఉన్నవారికి డయాలసిస్ చేస్తారు. అధిక రక్తపోటు, మధుమేహం, లూపస్ వంటి సమస్యలు ఉన్నవారికి కిడ్నీలు త్వరగా



దెబ్బతింటాయి.ఇది కిడ్నీ వ్యాధికి కారణమవుతుంది. మూత్రపిండాల వ్యాధి ఉన్నవారిలో, మూత్రపిండాలు వారి సాధారణ పనితీరు తగ్గి 10 నుండి 15 శాతం మాత్రమే పని చేస్తాయి. అటువంటి సమస్యలతో బాధపడేవారు జీవించడానికి డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి అవసరం. సరైన కిడ్నీ అందుబాటులో ఉంటేనే కిడ్నీ మార్పిడి చేస్తారు. లేదంటే రోగులకు డయాలసిస్ ఒక్కటే పరిష్కారం.

**డయాలసిస్ ఎన్ని రోజులు చేస్తారు? :** ప్రతి రోగికి డయాలసిస్ సమయ వ్యవధి మారుతూ ఉంటుంది. కొందరికి ఇది రోజువారీ అవసరం. కొంతమంది రోగులు 1 లేదా 2 రోజుల వ్యవధిలో డయాలసిస్ చేయించుకుంటారు. డయాలసిస్ ద్వారా బాధిత రోగుల రక్తాన్ని యంత్రాల ద్వారా శుభ్రపరుస్తారు. రక్తం నుంచి వ్యర్థ పదార్థాలను వేరు చేసి, శుభ్రమైన రక్తాన్ని తిరిగి శరీరంలోకి ఎక్కిస్తారు.

# రక్తహీనతను మాయం చేసే ఆకులు..వీటిని ఆహారంలో చేర్చుకుంటే మహాద్భుతం.

గోంగూర (సోర్రెల్) ఒక ప్రసిద్ధ ఆకుకూర. దీనిని దక్షిణ భారతదేశంలో ఆహారంలో చేర్చుకుంటారు.. ఇది ప్రత్యేకమైన రుచితో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది.

గోంగూర నుండి చేసిన వంటకాలు, ముఖ్యంగా గోంగూర పులుసు, గోంగూర పచ్చడి లాంటి రుచికరమైన ఆహార పదార్థాలు. ప్రతి భారతీయ వంటగదిలో కనిపించే ప్రత్యేక వంటకాలు. ఈ ఆకుకూరను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరానికి పోషకాలు అందించడంతో పాటు అనేక సమస్యలను నివారించవచ్చు.



**1. ఐరన్‌లో అధికం :** గోంగూర ఐరన్ పుష్కలంగా ఉండే ఆకుకూర. ఈ ఆకుకూరను ఆహారంలో చేర్చడం ద్వారా రక్తహీనత (అనీమియా)ను నివారించవచ్చు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లల రక్త హీనతకు ఇది మంచి పరిష్కారంగా పనిచేస్తుంది.

**2. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు :** గోంగూరలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి, ఇవి శరీరంలోని వాపు, నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. గోంగూరను ఆహారంలో చేర్చడం ద్వారా కీళ్లనొప్పులు, ఇతర ఇన్ఫ్లమేషన్ సమస్యలను తగ్గించవచ్చు. గోంగూరలో విటమిన్ C పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అలాగే, గోంగూరను తినడం ద్వారా స్కర్వీ వంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చు.

**2. మలబద్ధకం నివారణ :** గోంగూరలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకాన్ని నివారిస్తుంది. నిత్యం గోంగూరను ఆహారంలో చేర్చడం ద్వారా జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గోంగూర ఆంసిడెంట్లకు మంచి వనరుగా ఉంటుంది. ఇది శరీరంలో అనవసరమైన టాక్సిన్లను తొలగించడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే లక్షణాలను నియంత్రించడంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా గోంగూర ఉపయోగకరంగా ఉంటుంది.

**4. రక్తపోటును నియంత్రణ :** గోంగూరలో కాల్షియం, పొటాషియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి, ఇవి రక్తపోటును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పొటాషియం రక్తనాళాల గోడల పై ఒత్తిడిని తగ్గించి, శరీరంలో రక్తప్రవాహాన్ని సమతుల్యం చేస్తుంది. గోంగూరలో కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల ఇది ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కీళ్ల నొప్పులు మరియు బలహీన ఎముకల సమస్యలను తగ్గించడంలో కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది.


**5. జుట్టు ఆరోగ్యం :** గోంగూరలో ఉండే మినరల్స్, విటమిన్లు శరీరానికి తాకిడి నుండి రక్షణ కల్పిస్తాయి. ఇది శరీరంలోని హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది. గోంగూరలో ఐరన్, విటమిన్ C ఉండటం వల్ల ఇది జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలకు తోడ్పడటంతో పాటు జుట్టు రాలే సమస్యను తగ్గిస్తుంది.

గోంగూర ఒక సహజమైన సూపర్ ఫుడ్. ఇందులోని పోషకాలు మరియు ఆరోగ్యకరమైన గుణాలు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సహజంగా లభించే ఈ ఆకుకూరను మన రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

# అలర్ట్.. శరీరంలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే పెను

## ప్రమాదంలో ఉన్నట్లే..ఇంకా వీటిని తిన్నారో ఖేల్ ఖతమే..

కొలెస్ట్రాల్ పెను ప్రమాదకరంగా మారుతోంది.. ఇది ఊబకాయం బారిన పడేలా చేయడంతోపాటు..ఆరోగ్యాన్ని దెబ్బతీసి ప్రమాదకర జబ్బుల బారిన పడేలా చేస్తోంది..అందుకే.. శరీరంలో కొలెస్ట్రాల్ ను నియంత్రించేందుకు జీవనశైలి,ఆహారాన్ని మార్చుకోవడం మంచిది.. వాస్తవానికి కొలెస్ట్రాల్ అనేది కణ త్వచాలలో కనిపించే కొవ్వు, జిడ్డుగల స్టెరాయిడ్.. ఇది రక్త సిరల్లో ఫలకం పేరుకుపోవడానికి కారణమవుతుంది.. ఇది రక్తం సరఫరాకు అడ్డంకిని కలిగించి అధిక రక్తపోటు,గుండెపోటు,బ్రెయిన్ స్ట్రోక్‌కు కారణమవుతుంది. అందుకే.. కొలెస్ట్రాల్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**కొలెస్ట్రాల్ పెరిగిందనడానికి సంకేతాలు..**

కొవ్వు గడ్డలు, కంటి కార్నియా చుట్టూ బూడిద-తెలుపు వలయాలు, ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం, గుండె దడ, అలసట, మైకము లేదా మూర్ఛ, గోర్లు పసుసు రంగులోకి మారడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి..

అధిక కొలెస్ట్రాల్ సాధారణంగా లక్షణాలను కలిగించదు. రక్త పరీక్ష ద్వారా మాత్రమే మీరు దానిని కలిగి ఉన్నారో లేదో ఖచ్చితంగా తెలుసుకోవచ్చు.

శరీరంలో కొలెస్ట్రాల్ నియంత్రించుకోవడానికి ముఖ్యంగా నాలుగు రకాల ఆహార పదార్థాలను తినకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అవేంటో తెలుసుకోండి..

**కొలెస్ట్రాల్ ఉన్న వారు ఈ పదార్థాలను తినకండి..**

**ఫ్రై ఫుడ్స్ :** ఫ్రై ఫుడ్స్, నూనె పదార్థాలు, చిప్స్, ఫ్రైస్, పకోడీలు, కచోరీస్ వంటి డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ వేగంగా పెరుగుతుంది. వాస్తవానికి, ఈ ఆహారాల శక్తి సాంద్రత, క్యాలరీల సంఖ్య వేయించేటప్పుడు పెరుగుతుంది. కాబట్టి, వేయించిన ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించండి.

**రెడ్ మీట్:** అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు రెడ్ మీట్ తినకూడదు. ఇది మీకు చాలా ప్రమాదకరం. దీన్ని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ వేగంగా పెరుగుతుంది. అసలైన, రెడ్ మీట్‌లో చాలా సంతృప్త కొవ్వు ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. అందువల్ల, మీరు కొలెస్ట్రాల్ పేషెంట్ అయితే రెడ్ మీట్‌కు దూరంగా ఉండండి. మీరు మాంసాహారాన్ని ఇష్టపడితే, మీరు తక్కువ కొవ్వు ఉన్న మాంసాన్ని అప్పుడప్పుడు తినవచ్చు.

**చక్కెర పదార్థాలు స్వీట్స్:** మిఠాయిలు లేదా చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి కూడా పెరుగుతుంది. వాస్తవానికి, స్వీట్లు తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి.ఈ కారణంగా, మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదం కూడా పెరుగుతుంది.

**పాల ఉత్పత్తులు:** అధిక కొలెస్ట్రాల్ తో బాధపడుతున్న వారు.. పూర్తిగా కొవ్వు పాల ఉత్పత్తుల వినియోగాన్ని కూడా తగ్గించాలి. ఎందుకంటే అవి శరీరంలో కొవ్వును పెంచుతాయి. దీని కారణంగా మీరు అధిక కొలెస్ట్రాల్ బారిన పడవచ్చు. అధిక కొవ్వు అధిక కొలెస్ట్రాల్‌తో సహా అనేక వ్యాధులకు కారణమవుతుంది.


# స్మార్ట్ ఫోన్ లవర్స్‌కు షాకింగ్ న్యూస్..

## వచ్చే ఏడాది భారీగా ధరల పెంపు?



మొబైల్ ఫోన్ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు మొబైల్ ఫోన్ వినియోగిస్తున్నారు. ఈ విషయాన్ని పక్కన పెడితే ప్రస్తుతం అన్ని రంగాల్లో స్వల్ప ద్రవ్యోల్బణం కూడా సామాన్యుల బడ్జెట్‌ను కుదిపేస్తుంది. వచ్చే ఏడాదిలో మొబైల్ ఫోన్ ధరలు 8 శాతం వరకు పెరగవచ్చు నిపుణుల్ను అంచనా వేసత్న్నారు. ఓ రీసెర్చ్ ప్రకారం, స్మార్ట్‌ఫోన్‌ల ధర 2024లో సగటున 3 శాతం, 2025లో 5 శాతం పెరుగుతుందని అంచనా వేశారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్‌లు గతంలో కంటే ఖరీదైనవిగా మారుతున్నాయి. అధునాతన భాగాలతో పాటు 5జీ టెక్నాలజీ, జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక సేవలను ఫోన్స్‌లో అందించడం వల్ల ధరల పెరుగదల అనేది పరిపాటిగా మారింది. ముఖ్యంగా జనరేటివ్ ఏఐ కారణంగా ధరలు మునుపెన్నడూ లేని విధంగా పెరుగుతన్నాయి.ఏఐ ఎనేబుల్డ్ టెక్నాలజీపై కస్టమర్‌లు ఆసక్తి చూపుతున్నందున స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు సీపీయూ, ఎన్‌పీయూ (న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్), జీపీయూని మెరుగుపరచడం ద్వారా కొత్త ప్రాసెసర్‌లను అందిస్తున్నాయి. ఈ అధిక-పనితీరు గల ప్రాసెసర్‌ల ధర ఎక్కువగా ఉంటుంది, దీని కారణంగా స్మార్ట్‌ఫోన్‌లు ఖరీదైనవిగా మారుతున్నాయి. అలాగే స్మార్ట్ ఫోన్స్‌లో వినియోగించే చిప్‌లు కూడా 4ఎన్‌ఎం, 3 ఎన్‌ఎం వంటి అధునాతన ప్రక్రియలను ఉపయోగించడం వల్ల ధరలు మరింత పెరుగుతున్నాయి.అయితే స్మార్ట్‌ఫోన్ ధరల పెరుగుదలపై సామాన్యులు పెదవి విరుస్తున్నారు. అయితే అధునాతన ఫీచర్స్‌తో స్మార్ట్ ఫోన్ కావాలంటే మాత్రం కచ్చితంగా అధిక పెట్టాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అధునాతన కెమెరాతో పాటు ఏఐ ఫీచర్లు యూజర్లకు మంచి ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తాయని అందువల్ల ధరల పెంపు తప్పదని నిపుణులు చెబుతున్నాయి. అధునాతన ఏఐ ఫీచర్లు ఉంటే అద్భుతమైన కెమెరా పనితీరుతో వర్చువల్ అసిస్టెంట్లు వంటి అనేక కొత్త సేవలను పొందవచ్చు.

# యూరిక్ యాసిడ్‌ను ఎలా నియంత్రించాలి



యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్న వారు కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా ప్యూరీన్ ఉండే ఆహారాలకు దూరంగా ఉండాల్సి ఉంటుంది, వైద్య ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం యూరిక్ యాసిడ్ తగ్గించుకోకపో తే కిడ్నీలో రాళ్ల సమస్య ఏర్పడుతుంది.అంతేకాదు యూరిక్ యాసిడ్ వల్ల కీళ్ల నొప్పుల వాతం చేస్తుంది.మన వంటగది మసాలాలతో కూడా యూరిక్ యాసిడ్ తగ్గించుకోవచ్చు. ఎందుకంటే ఇందులో కొన్ని మెడిసినల్ గుణాలు ఉంటాయి కాబట్టి సమర్థవంతంగా తగ్గుతుంది.పసుపులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి కాబట్టి గాయాలను మారుస్తుంది. పసుపును డైట్ లో చేర్చుకోవడం వల్ల యూరిక్ ఆసిడ్ స్థాయిలు తగ్గిపోతాయి. వెయిట్ లాస్ జర్నీలో ఉన్న వాళ్లు కూడా పసుపు నువ్వు తీసుకుంటారు. పసుపు తీసుకోవడం వల్ల జాయింట్ పెయిన్స్ కూడా తగ్గిపోతాయి.వెల్లుల్లి అల్లీసిన్ ఉంటుంది ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అంతే కాదు వెల్లుల్లి డైట్ లో చేర్చుకోవడం వల్ల ఇమ్యూనిటీ స్థాయిలు పెరుగుతాయి. అయితే వెల్లుల్లి తరచూ తినడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలో కూడా చెక్ పెడుతుంది. రోజు వారి ఆహారంలోనూ వెల్లుల్లి చేర్చుకోవాలి.దాల్చిన చెక్కను న్యాచురల్ ఇన్సులిన్ అంటారు. ఇందులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. షుగర్ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. అయితే యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్న వారు కూడా దాల్చిన చెక్క ఎంతో మంచిది. వీటిని రాత్రి నానబెట్టి ఉదయం పరగడుపున తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గిపోవడంతో పాటు షుగర్ లెవెల్స్ కూడా అదుపులో ఉంటాయి. దాల్చిన చెక్కను మనం వివిధ వంటల్లో ఉపయోగిస్తాం.మెంతుల్లో కూడా యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించే గుణం ఉంటుంది. వీటిని మనం రాత్రి నానబెట్టి ఉదయం తీసుకోవడం వల్ల సమర్థవంతంగా పనిచేస్తుంది. మెంతులు బెల్లీ ఫ్యాట్ కరగదీస్తుంది. మెంతులు ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. గ్యాస్ట్రిక్ సమస్య ఉన్నవారు రాత్రి నానబెట్టిన మెంతులను ఉదయం పరగడుపున తీసుకోవటం వల్ల ఎఫెక్టివ్ గా పని చేస్తుంది. అంతేకాదు మెంతి పొడిని కూడా మనం తీసుకునే ఆహారంలో చేర్చుకోవచ్చు ఆహారంలో మెంతి గింజలు విరివిగా ఉపయోగిస్తాం. దీంతో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి మెంతులు చర్మానికి జుట్టుకు కూడా మేలు చేస్తాయి.ఉసిరికాయ సీజన్లో విరివిగా దొరుకుతుంది ఎందులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఆయుర్వేదంలో తరతరాలుగా ఉపయోగిస్తున్నారు. ఉసిరితో కూడా యూరిక్ ఆసిడ్ స్థాయిలు తగ్గిపోతాయి. ఉసిరి ఆరోగ్యానికి మాత్రమే కాదు చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు యూరిక్ ఆసిడ్ స్థాయిలను తగ్గిస్తాయి. ఉసిరికాయ కిడ్నీ పనితీరును మెరుగు చేస్తుంది ఉసిరి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించేస్తుంది వ్యాధులు రాకుండా చెక్ పెడుతుంది

# శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసే పదార్థాలు

శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసే పదార్థాలు పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లతో అద్భుత ప్రభావం.సూక్ష్మక్రిముల నిర్మూలనకు తోడ్పడుతూనే మంచి ఆరోగ్యానికీ దారి.మన చుట్టూ వైరస్ లు, బ్యాక్టీరియాలు, ఫంగస్ లు వంటి సూక్ష్మజీవులెన్నో.



మనం తాకే ప్రతిచోటా ఈ సూక్ష్మక్రిములు ఉంటుంటాయి. వివిధ మార్గాల ద్వారా మన శరీరంలోకి ప్రవేశిస్తుంటాయి. అలా ప్రవేశించిన సూక్ష్మక్రిములను మన శరీరంలోని రోగ నిరోధక కణాలు గుర్తించి, దాడి చేసి నిర్మూలిస్తాయి. అలా రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ పది రకాల ఆహారం బాగా తోడ్పడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.అవేమిటో తెలుసుకుందామా. నిమ్మ రసంలో ఉండే విటమిన్ సి సూక్ష్మక్రిములను నిర్మూలించగలదు. అదే సమయంలో నిమ్మరసం శరీరంలోని విష, వ్యర్థ పదార్థాలను తొలగించి ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది. జీర్ణ వ్యవస్థనూ మెరుగు పరుస్తుంది. పసుపు మనం వంటల్లో వాడే పసుపులో ఉండే కర్క్యుమిన్ అద్భుతమైన ఔషధమనే చెప్పవచ్చు. దీనికి సూక్ష్మక్రిములను సంహరించే, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించే లక్షణాలు ఉన్నాయి.లవంగాలులవంగాలలో ఉండే యూజెనాల్ అనే రసాయన పదార్థానికి సూక్ష్మజీ వులను నిర్మూలించే సామర్థ్యం ఎక్కువ.

బ్యాక్టీరియాలు, వైరస్ లతో సమర్థవంతంగా పోరాడేలా రోగ నిరోధక వ్యవస్థకు తోడుగా నిలుస్తుంది. అంతేకాదు నోటి ఇన్ఫెక్షన్లను, గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దాల్చిన చెక్క దాల్చిన చెక్కలో ఉండే సిన్నమాల్డిహైడ్ రసాయనం అద్భుతమైన సూక్ష్మక్రిమి నాశినిగా పనిచేస్తుంది. ఎన్నో ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది.

శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది.వెల్లుల్లి వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే రసాయనం సహజమైన యాంటీ బయాటిక్ గా పనిచేస్తుంది. బ్యాక్టీరియాలు, వైరస్ లను నిర్మూలించడమే కాదు...జలుబు,ఇతర ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది.అల్లం ఇది కూడా సహజమైన యాంటీ మైక్రోబియల్ ఆహారం.

ముఖ్యంగా శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి, జీర్ణ వ్యవస్థ మెరుగుపడటానికి తోడ్పడుతుంది.ఇమ్యూనిటీని పెంచుతుంది. తులసి మనం ఎంతో పవిత్రంగా భావించే తులసి...అద్భుతమైన ఔషధమనే చెప్పవచ్చు. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడమే కాదు...

జ్వరం, దగ్గు, జలుబు వంటి సమస్యలు ఎన్నింటితో తగ్గిస్తుంది.తేనెసహజమైన తేనెకు యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ సామర్థ్యం ఉంటుంది. ఇందులోని పదార్థాలు ఎన్నో ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. గాయాలను త్వరగా మానిపోయేలా చేస్తాయి.వేప ఆయుర్వేదంలో విస్తృతంగా వాడే వేప ఆకులు కూడా ఇమ్యూనిటీకి బాగా తోడ్పడుతాయి.

స్వల్ప మొత్తంలో వేప రసాన్ని తీసుకుంటే... రక్తం శుభ్రమవుతుంది. చర్మ సమస్యలు తగ్గుతాయి. మిరియాలువీటిలో ఉండే పెపరైన్ అనే రసాయనం కూడా ఇమ్యూనిటీని పెంచి సూక్ష్మక్రిములను నిర్మూలిస్తుంది. వివిధ రకాల పోషకాలను శరీరం సమర్థవంతంగా సంగ్రహిం చుకోవడానికి తోడ్పడుతుంది.

శాసనసభ
శనివారం 16 నవంబర్ - 2024



## 'కంగువా 2'లో దీపికా పదుకొణె?: నిర్మాత ఏమన్నారంటే

సూర్య హీరోగా తెరకెక్కిన పాన్ ఇండియా చిత్రం 'కంగువా'. శివ దర్శకత్వం వహించిన ఈ ఎపిక్ ఫాంటసీ మూవీ గురువారం బాక్సాఫీసు ముందుకొచ్చింది.ఈ సందర్భంగా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా సోషల్ మీడియా వేదికగా విలేకరులతో మాట్లాడారు. "కంగువా' పార్ట్ 2 తప్పక ఉ ంటుంది. అజిత్ హీరోగా శివ ఓ సినిమా తెరకెక్కించనున్నారు. అది పూర్తయ్యాక 'కంగువా 2' ప్రారంభిస్తాం. ఇప్పటికే కథ సిద్ధమైంది" అని తెలిపారు. 'కంగువా 2'లో దీపికా పదుకొణె నటించనున్నారా? అని అడగ్గా.. "పార్ట్ 1కు వచ్చిన ప్రేక్షకాదరణను దృష్టిలో పెట్టుకుని పార్ట్ 2లో కొన్ని మార్పులు చేస్తాం. కొత్తగా ఎవరు నటిస్తారన్నది ఇంకా ఖరారు చేయలేదు" అని అన్నారు.వెయ్యేళ్ల కిందటి కథకి, వర్తమానానికి ముడిపెడుతూ తెరకెక్కించిన సినిమా 'కంగువా'. లార్జర్ దేన్ లైఫ్ ట్రెండ్‌కి తగ్గట్టు ఓ భారీ కాన్వాస్‌తో రూపొందింది. కంగువా, ఫ్రాన్సిస్ పాత్రల్లో సూర్య నటన ప్రేక్షకులను ఆకట్టకుంది. దిశా పటానీ చిన్న పాత్రలో మెరవగా బాబీ దేవోల్ విలన్‌గా మెప్పించారు. అయితే, ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాల్లో సౌండ్ ఇబ్బందికరంగా ఉందని వచ్చిన విమర్శలపై సౌండ్ ఇంజినీర్ రసూల్ స్పందించారు. అలాంటి పీరియాడికల్ సినిమాలకు సంగీతం అందించడం యుద్ధంతో సమానమని పేర్కొన్నారు. సౌండ్ బాలేదనే విషయంలో ఎవరినీ నిందించలేమన్నారు. ఇదే విషయమై జ్ఞానవేల్ మాట్లాడుతూ.. సౌండ్ లెవల్స్‌ను తగ్గించమని ఎగ్జిబిటర్లకు చెప్పామన్నారు. నిడివి విషయంలో ఎలాంటి ఫిర్యాదు రాలేదని, కాబట్టి సినిమాని ట్రిమ్ చేసే ఉద్దేశం లేదన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలైన రోజు రూ.58కోట్లకుపైగా (గ్రాస్) వసూలు చేసిందని తెలియజేస్తూ టీమ్ పోస్టర్ రిలీజ్ చేసింది.

## బ్రేకప్ వల్ల ఎంతో బాధపడ్డా : రాశీఖన్నా

గుజరాత్ అల్లర్లు, గోద్రా రైలు దహన కాండ ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'ది సబర్మతీ రిపోర్ట్'. విక్రాంత్ మాస్సే, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించారు.ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా రాశీ ఖన్నా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు."వ్యక్తిగతంగా నేను చాలా ఎమోషనల్ పర్సన్. గతంలో నాకో లవ్ స్టోరీ ఉండేది. కొన్ని కారణాల వల్ల బ్రేకప్ అయ్యింది. ఆ సమయంలో ఎంతో బాధపడ్డా. మానసికంగా కుంగుబాటుకు గురయ్యా. ఆ తర్వాత నన్ను నేను మార్చుకున్నా. స్ట్రాంగ్‌గా నిలబడ్డా. కెరీర్‌పై దృష్టి పెట్టా. ఇండస్ట్రీలో కంటే బయటే నాకు ఎంతోమంది స్నేహితులు ఉన్నారు. కుటుంబసభ్యులు, స్నేహితులే నాకు అన్ని విధాలుగా సపోర్ట్ చేస్తుంటారు. వారే నా బలం" అని తెలిపారు."దక్షిణాదిలో నేను ఎన్నో చిత్రాల్లో నటించా. అక్కడి ప్రేక్షకులు ఎంతో ఆదరించారు. హీరోయిన్‌గా తెలుగులో నా తొలి చిత్రం 'ఊహలు గుసగుసలాడే' విడుదలయ్యాక మేము తిరుపతి వెళ్లాం. పెద్ద ఎత్తున జనాలు మమ్మల్ని చుట్టుముట్టారు. ఏం జరుగుతుందో అర్థం కాలేదు. మేనేజర్‌ని అడిగితే.. వాళ్లందరూ నాకోసమే వచ్చారని చెప్పారు. నేను షాకయ్యా.అభిమానుల తోపులాటలో మేనేజర్, బౌన్సర్లు ఇబ్బందిపడ్డారు.రాను రాను దానిని అలవాటు చేసుకున్నా" అని చెప్పారు.'రిధి డోగ్రా కీలక పాత్ర పోషించారు. శోభా కపూర్, ఏక్తా కపూర్ నిర్మించారు. నవంబర్ 15న విడుదల కానుంది.



## రాజీకి ప్రయత్నించండి..: జయంరవి దంపతులకు కోర్టు సూచన



తన సతీమణి ఆర్తి నుంచి విడిపోతున్నానని కొంత కాలం క్రితం నటుడు జయంరవి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన విడాకుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.చెన్నై ఫ్యామిలీ కోర్టు తాజాగా ఈ పిటిషన్‌ను పరిశీలించింది. జయంరవి కోర్టుకు హాజరు కాగా.. ఆర్తి వీడియో కాల్‌లో అందుబాటులోకి వచ్చారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.. మరోసారి ఇద్దరూ కలిసి మాట్లాడుకోవాలని.. రాజీ కుదుర్చుకోవడానికి ప్రయత్నించాలని సూచించింది.2009లో రవి, ఆర్తి పెళ్లి జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పరస్పర అంగీకారంతో తాము విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సెప్టెంబర్‌లో జయంరవి ప్రకటించారు. "ఎన్నో ఆలోచనలు, చర్చల తర్వాత నేను, నా భార్య ఆర్తి విడాకులు తీసుకోవాలనే కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నాం. మా ఇద్దరి మంచి కోసమే ఇలా చేస్తున్నాం" అని తెలిపారు. ఆయన ప్రకటనపై ఆర్తి సంచలన ఆరోపణలు చేశారు. తనకు తెలియకుండానే, అనుమతి తీసుకోకుండానే విడాకుల గురించి ఆయన బహిరంగంగా ప్రకటించారని పేర్కొన్నారు. దీంతో వీరి విడాకుల వ్యవహారం చర్చకు దారి తీసింది. భార్య ఆరోపణలపై ఆయన గతంలో మీడియాతో మాట్లాడారు. "లాయర్ ద్వారా ఆర్తికి విడాకుల నోటీసు పంపించాను. ఈ విషయం ఆమె తండ్రికీ తెలుసు. ఈ విషయం గురించి మా ఇంట్లో ఇరు కుటుంబాల పెద్దలు చర్చించుకున్నారు. నేను అందుబాటులో లేనని, వారికి తెలియకుండానే విడాకులు ప్రకటించానని వాళ్లు ఎలా చెప్పగలుగుతున్నారు?" అని ప్రశ్నించారు. సింగర్‌తో రిలేషన్‌లో ఉన్నానంటూ జరిగిన ప్రచారంపైనా ఆయన స్పందించారు. అవన్నీ అవాస్తవాలన్నారు. భార్య వల్ల జయం రవి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. వైవాహిక బంధంలో ఆయన ఎంతో బాధ అనుభవించారని ఆ సింగర్ ఇంటర్వ్యూలో చెప్పడం గమనార్హం.

## బాలయ్య కొత్త సినిమా 'డాకు మహారాజ్' టీజర్ వచ్చేసింది



నటుడు బాలకృష్ణ, దర్శకుడు బాబీ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ నిర్మిస్తున్నారు.NBK 109గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను చిత్రబృందం ప్రకటించింది. 'డాకు మహారాజ్' అనే పేరు ఖరారు చేసింది. దీనికి సంబంధించిన టీజర్ విడుదల చేసింది."ఈ కథ వెలుగుని పంచే దేవుళ్లది కాదు. చీకటిని శాసించే రాక్షసులది కాదు. ఆ రాక్షసులను ఆడించే రావణుడిదీ కాదు. ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసిన ఒక రాజుది. గండ్ర గొడ్డలి పట్టిన యమధర్మరాజుది. మరణాన్నే వణికించిన మహారాజుది" అనే సంభాషణలతో టీజర్ మొదలైంది. "గుర్తుపట్టావా.. డాకు మహారాజ్" అంటూ బాలయ్య చెప్పే డైలాగ్స్, విజువల్స్ ఈలలు వేయించేలా ఉన్నాయి. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా విడుదల కానుంది.'భగవంత్ కేసరి' తర్వాత బాలకృష్ణ నటిస్తోన్న చిత్రమిది. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రానున్నట్లు సమాచారం. ఇందులో ఆయన క్లాసీ లుక్‌లో కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది. అలాగే దీనిలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. దీంతో అంచనాలు పెరిగాయి. భిన్న కాలాల్ని ప్రతిబింబించే కథతో రూపొందుతుండడం... ఆ కథ సాగే కాలానికి తగ్గట్టుగానే బాలకృష్ణ మూడు కోణాల్లో కనిపిస్తారని తెలుస్తోంది. ఆయన సరసన ప్రగ్యాజైస్వాల్, చాందినీచౌదరీ, శ్రద్ధాశ్రీనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్‌కు చెందిన బాబీదేవోల్ ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఒక అగ్ర నటుడు కూడా ఇందులో నటిస్తున్నారంటూ ఇటీవల వార్తలు వచ్చాయి.

## వరుణ్ తేజ్ సింప్లిసిటీ.. తనను కలిసేందుకు వచ్చిన దివ్యాంగురాలితో ముచ్చట్లు..

గని, గాంఢీవ ధారి అర్జున, ఆపరేషన్ వాలంటైన్.. ఇలా హ్యాట్రిక్ పరాజయాలతో ఢీలా పడిపోయాడు మెగా ప్రిన్స్. అందుకే ఎలాగైనా హిట్ కొట్టాలనే తలంపుతో పక్కా కమర్షియల్ యాక్షన్ ఎంటర్ టైనర్ తో మన ముందుకు వచ్చాడు.నవంబర్ 14న మట్కా గ్రాండ్ గా రిలీజైంది. కానీ మొదటి షో నుంచే ఈ మూవీకి మిక్స్ డ్ టాక్ వస్తోంది. పలాస తో అందరి దృష్టిని ఆకర్షించిన కరుణ కుమార్ తెరకెక్కించిన మట్కా లో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటించారు. కాగా ఈ ప్రమోషన్లలో అన్నీ తానై వ్యవహరించాడు వరుణ్ తేజ్. విశాఖ పట్నం, విజయవాడ, తిరుపతి.. ఇలా రెండు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలన్నింటినీ చుట్టేశాడు. ఈ క్రమంలోనే ప్రమోషన్లలో భాగంగా విజయవాడలోని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీకి వెళ్లాడు మెగా ప్రిన్స్. అక్కడి కాలేజీలో విద్యార్థులతో సరదాగా మాట్లాడాడు. ఈ క్రమంలో ఓ ఫిజికల్ ఛాలెంజెడ్ అభిమానిని కలిశాడు. వరుణ్ తేజ్ వస్తున్నాడని తెలిసి ఆ దివ్యాంగురాలు అతన్ని కలవడానికి ఎదురుచూసింది. దీంతో వరుణ్ ఆమె దగ్గరకు వచ్చి అక్కడే కింద కూర్చొని, ఆమెకు షేక్ హ్యాండ్ ఇచ్చి మాట్లాడాడు. ఆమెతో కలిసి సరదాగా ఫొటోలు కూడా దిగాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ గా మారాయి. వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు వరుణ్ సింప్లిసిటీని అభినందిస్తున్నారు.ఇక మట్కా విషయానికి వస్తే.. వైరా ఎంటర్టైన్మెంట్స్, %ూ=% ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మించాయి. హీరో హీరోయిన్లతో పాటు ఈ లో సలోని, సత్యం రాజేష్, రవి శంకర్, కిషోర్, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్ కుమార్ స్వరాలు సమకూర్చారు. మట్కా అనే గేమ్ ఆధారంగా వైజాగ్ లో ఎదిగిన ఓ డాన్ కథగా ఈ ని తెరకెక్కించారు. ఈ లో వరుణ్ నాలుగు డిఫరెంట్ ఏజ్ లలో కనిపించాడు. కోసం తన లుక్ ను కూడా పూర్తిగా మార్చేసుకున్నాడు. అయితే మాత్రం సక్సెస్ కాలేదు. కానీ వరుణ్ యాక్టింగ్ పై మాత్రం ప్రశంసలు వస్తున్నాయి.





## టీమ్ఇండియా ఊచకోత..దక్షిణాఫ్రికా టార్గెట్ 284



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న చివరి టీ20లో టీమ్ఇండియా దుమ్మురేపింది. తిలక్‌వర్మ (120లిబీ 47 బంతులుబీ 10 సిక్స్‌లుబీ 9 ఫోర్లు), సంజు శాంసన్ (109లిబీ 56 బంతుల్లోబీ 8 సిక్స్‌లుబీ 6 ఫోర్లు) శతకాలతో దక్షిణాఫ్రికా బౌలర్లును ఊచకోత కోశారు.అభిషేక్ శర్మ (36) రాణించాడు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లకు వికెట్ నష్టానికి 283 పరుగులు చేసింది. టీ20ల్లో ఇది భారత్‌కు రెండో అత్యధిక స్కోర్. గతనెలలో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో (297/6) అత్యధిక స్కోర్ చేసింది. దక్షిణాఫ్రికాపై భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు.నెమ్మదిగా మొదలెట్టి.. సుడిగుండంలా మారి..తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. తొలి ఓవర్‌లో కేవలం నాలుగు పరుగులే చేసింది. అభిషేక్ శర్మ (36: 18 బంతుల్లో)తో కలిసి ఇన్నింగ్స్‌ను మొదలు పెట్టిన శాంసన్.. రెండో ఓవర్ నుంచి దంచుడు మొదలుపెట్టాడు. నాలుగో ఓవర్ వరకు నిదానంగా ఆడిన అభిషేక్ శర్మ ఐదో ఓవర్ చెలరేగి పోయాడు. వరుసగా రెండు సిక్స్‌లు, ఒక ఫోర్, చివరి బంతికి మళ్లీ సిక్స్ కొట్టి ఒక్కసారిగా ఊపులోకి వచ్చాడు. ఐదో ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ 68 పరుగులు చేసింది. అదే ఊపులో తర్వాతి ఓవర్‌లో సిపమ్లాకు క్యాచ్ ఇచ్చి అభిషేక్ ఔటయ్యాడు. అనంతరం వచ్చిన తిలక్ వర్మ తొలుత ఆచుతూచి ఆడినప్పటికీ తర్వాత సుడిగుండంలా మారాడు. అభిషేక్ ఔట్‌తో కాస్త నెమ్మదించిన భారత ఇన్నింగ్స్ 8వ ఓవర్ తర్వాత మళ్లీ విపరీతంగా పుంజుకుంది. 9వ ఓవర్లో తిలక్ వర్మ రెండు సిక్స్‌లు కొట్టగా, 10వ ఓవర్లో శాంసన్ వరుసగా రెండు సిక్స్‌లు కొట్టడంతో ఒక్కసారిగా ఊపువచ్చింది. 10 ఓవర్లకు 129/1తో నిలిచిన భారత్ స్కోర్.. సంజూ, తిలక్ ఇద్దరు కలిసి ఎడాపెడా ఫోర్లు, సిక్స్‌లతో విరుచుకుపడడంతో 15 ఓవర్లకు 219/1గా మారింది. అప్పటికే ఇద్దరూ సెంచరీకి చేరువయ్యారు. అనంతరం అదే ఊపు కొనసాగించిన సంజూ 51 బంతుల్లో శతకం సాధించగా, తిలక్ వర్మ 41 బంతుల్లోనే ఈ ఫీట్‌ను అందుకున్నాడు. కాగా ఈ మ్యాచ్‌లో పలు రికార్డులు బద్దలయ్యాయి.ఇకే ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున ఇద్దరు శతకాలు చేసిన వీరులుగా నిలిచిన శాంసన్, తిలక్ వర్మ

టీ20 చరిత్రలో ఒకే ఏడాదిలో మూడు సెంచరీలు చేసిన సంజూ

ఒకే ఇన్సింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు 23

అత్యధిక భాగస్వామ్యం 203 పరుగులు

వరుసగా రెండు శతకాలు చేసిన తిలక్ వర్మ

## అన్షుల్ కాంబోజ్.. ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు పడగొట్టాడిలా..



రంజీ ట్రోఫీలో హరియాణా పేసర్ అన్షుల్ కాంబోజ్ అరుదైన రికార్డు సాధించాడు. ఎలైట్ గ్రూప్ సిలో కేరళతో జరుగుతున్న మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో అతను 49 పరుగులే ఇచ్చి మొత్తం 10 వికెట్లు పడగొట్టాడు.దీంతో రంజీ ట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు సాధించిన మూడో బౌలర్‌గా రికార్డుల్లోకెక్కాడు. అంతకుముందు ప్రేమంగ్సు మోహన్ ఛటర్జీ (1956-57), ప్రదీప్ సుందరం (1985-86) ఈ ఘనత అందుకున్నారు. మోహన్ ఛటర్జీ బెంగాల్ తరఫున 1956-57 సీజన్‌లో అస్సాంపై తొలిసారి ఈ ఫీట్ సాధించాడు. ప్రదీప్ సుందరం 1985-86 ఎడిషన్‌లో విదర్భతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ తరఫున ఒక ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు సాధించాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. అన్షుల్ ధాటికి కేరళ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 291 పరుగులకు ఆలౌటైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి హరియాణా 7 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. కాంబోజ్ పడగొట్టిన 10 వికెట్లకు సంబంధించిన వీడియోను బీసీసీఐ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. మీరూ చూసేయండి

## పాక్ వక్రబుద్ధికి ఐసీసీ చెక్.. పీఓకేలో ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ రద్దు




ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ విషయంలో పాక్ కుటిల యత్నాలకు ఐసీసీ చెక్ పెట్టింది.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో ఆ దేశ క్రికెట్ బోర్డు నిర్వహించ తలపెట్టిన ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌ను రద్దు చేసింది. ఈ విషయంలో ఐసీసీని బీసీసీఐ సంప్రదించడంతో వెంటనే ఈ నిర్ణయం తీసుకుంది.వచ్చే ఏడాది జరగాల్సిన ఛాంపియన్స్ ట్రోఫీకి అధికారిక షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇంకా ప్రకటించనప్పటికీ.. ట్రోఫీ టూర్‌ను మాత్రం మొదలుపెట్టింది. ఇందులో భాగంగా కప్పును తొలుత పాకిస్థాన్‌కు పంపింది. దీంతో పాక్ క్రికెట్ బోర్డు టూర్ షెడ్యూల్‌ను తాజాగా ప్రకటించింది. నవంబరు 16న ఇస్లామాబాద్ నుంచి ఈ ట్రోఫీ టూర్ ప్రారంభం కానుంది. అయితే, షెడ్యూల్‌లో పీఓకేలో ఉన్న స్కర్డు, హుంజా, ముజఫరాబాద్ ప్రాంతాలను కూడా పాక్ చేర్చింది. భారత్‌ను కవ్వించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దాయాది దేశంలో టీమ్ఇండియా పర్యటించేది లేదని బీసీసీఐ స్పష్టం చేసిన నేపథ్యంలో పాక్ ఈ రూపంలో తన వక్ర బుద్ధిని బయటపెట్టింది.ఈ కుటిల యత్నాలకు చెక్ పెట్టేందుకు భారత్ సత్వరమే స్పందించింది. ఐసీసీ ముందు తన అభ్యంతరాలను లేవనెత్తింది. దీనిపై స్పందించిన ఐసీసీ పీఓకే టూర్‌ను రద్దు చేసింది. దీంతో మరోసారి అంతర్జాతీయ వేదికలపై తన పరువు తానే తీసుకుంది. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను పాకిస్థాన్‌లోని లాహోర్, రావల్పిండి, కరాచీ వేదికగా నిర్వహించాల్సి ఉంది. అయితే, ఈ టోర్నీ కోసం ఆ దేశానికి వెళ్లేదే లేదని ఐసీసీకి బీసీసీఐ తేల్చిచెప్పింది. హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించాలని భారత్ కోరుతోంది. దీనికి అంగీకరించేది లేదని పీసీబీ పట్టుదలగా ఉంది. దీంతో షెడ్యూల్ ప్రకటన ఆలస్యమవుతోంది.

Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
hmda GHMC
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamijal, Rangareddy-Dist-501510.



# ఆరుట్ల శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

- దక్షిణ కాశీగా పేరొంది మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతున్న బుగ్గ రామలింగేశ్వర ఆలయం.
- 15 రోజులు కొనసాగే ఉత్సవాలకు భక్తుల వ్రతాల సౌకర్యార్థం 6 లక్షల షెడ్డు నిర్మాణానికి ప్రారంభం.
- వివిధ రకాల వసతులు ఏర్పాటు చేసిన అధికారులు.
- ఇబ్రహీంపట్నం, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.







**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 15 :** కార్తీక పౌర్ణమి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన ఇబ్రహీంపట్నం నియోజికవర్గం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం 6:00 గంటలకు నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించి ఇబ్రహీంపట్నం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుకోవడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి భక్తులకు ప్రసాదం పంపిణీ చేపట్టడం జరిగింది. భక్తులకు వ్రతాలు చేసుకునేందుకు పంచాయితీరాజ్ విభాగం చేపట్టిన సుమారు 6 లక్షలు విలువ గల షెడ్ ను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర్ చారి, గురునాథ్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, పాండురంగారెడ్డి, పాండాల శంకర్ గౌడ్, మంచాల పిఏసిఎస్ చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, గుండమోని జయమ్మ, మల్లేష్, కొర్ర శ్రీనివాస్ నాయక్, మంకాల దాసు, బైరిక రమాకాంత్ రెడ్డి, మిద్దె శ్రీనివాస్ గౌడ్, మెగావత్ మోహన్ నాయక్, వీరేశం గౌడ్, ఎడమ నరేందర్ రెడ్డి, జెనిగ వెంకటేష్, వేణుగోపాల్ రావు జైపాల్ రెడ్డి, ఆలయ పాలకమండలి సభ్యులు అనంగల్ల యాదయ్య, వెదిరే రమణారెడ్డి, ఎన్నిదుల సురేష్, మానిపాటి వెంకటేష్, దాసరమోని రమేష్, మాజీ సర్పంచ్ సుంకరి పాండరీనాథ్, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాషయ్య, ఎండి సలాం, గుడ్డిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, కావలి బుగ్గరాములు, మార సురేష్, బుట్టి కృష్ణ, పంబాల బుగ్గరాములు, నయినంపల్లి యాదయ్య గౌడ్, తాడూరి రాజేందర్ రెడ్డి, కంబాలపల్లి బుగ్గరాములు, మాధగోని జంగయ్య గౌడ్, మార లక్ష్మణ్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు వెదిరే సికిందర్ రెడ్డి, రావుల రాఘవ, బత్తుల రాజు భాస్కర్, దుబ్బాక సూర్యం, పాండాల శ్రీనివాస్, ఎన్నిదుల మధుసూదన్, చీమర్ల గణేష్, ఎండి అశ్రఫ్, ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, మంచాల సీఐ మధు, డిఈ అబ్బాస్,ఎంపీడీఓ బాలశంకర్, దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధర్శ రైతు చింతపల్లి మండల నూతన కమిటి ఎన్నిక

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 15 :** చింతపల్లి మండల ఆదర్శ రైతుల నూతన కమిటీ ఎన్నిక చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు హాజరైనరైతులు నూతన కమిటిని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.

అధ్యక్షుడు - పడకంటి మదార్,

ఉపాధ్యక్షులుగా - కడారి మల్లయ్య, యామిని కృష్ణారెడ్డి, చింతకుంట్ల నరసింహ్మా,

ప్రధాన కార్యదర్శులుగా– పోతిరెడ్డి వెంకటరెడ్డి, రామావత్ మోత్య,

సహాయ కార్యదర్శిగా ఎల్లంకి రాధాకిషన్, గొంది సుధాకర్ రెడ్డి,

కోశాధికారి - ఆదిత్యని భాస్కర్ శర్మ.

కార్యవర్గ సభ్యులు :-

1) కుర్మేటి మహేందర్
2) రెప్పగోని. యాదయ్య
3) ముదిగొండ, నారయ్య
4) ఎల్లంకి రాధాకిషన్.
5) కుర్మేటి రామక్రిష్ట
6). పిల్లి సోమయ్య,
7) నారాయణ

తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు**

**నేటి విద్యార్థులే...రేపటి భావిభారత నిర్మాతలు**

**విద్యార్థులు గొప్పగా రాణించినప్పుడే గురువుకు గుర్తింపు**

**విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి**

**తుర్కయంజాల్ బ్లూ బెల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి రాంబాబు**

**ఘనంగా బ్లూ బెల్స్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు**





**తుర్కయంజాల్, శాసనసభ న్యూస్ ( నవంబర్ 14 ) :** విద్యార్థులు శ్రద్ధగా చదివి వృద్ధిలోకి రావాలని తుర్కయంజాల్ బ్లూ బెల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి రాంబాబు అన్నారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని బ్లూ బెల్స్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ బాలల దినోత్సవ వేడుకల్లో స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ...విద్యార్థులు విద్యార్థి దశ నుంచే కష్టపడి బాగా చదివి, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు స్వతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధికై విద్యార్థుల పాత్ర ముఖ్యమని విద్యార్థులు ఆ దిశగా దేశ అభివృద్ధికి మంచి నిర్మాణాత్మకమైన ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. ఉన్నతమైన దేశ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని అన్నారు. చెడు అలవాట్లకు లోనుకాకుండ సంస్కారంతో కూడిన విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. పసి పిల్లలు దేవునితో సమానం అని, వాళ్ళ హృదయాలు స్వచ్ఛమైనవని, కల్లా కపటం తెలియని నిష్కల్మషమైనవని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని అన్నారు. పాఠశాలలో విద్యతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



పిల్లల మానసిక ఎదుగుదలను బేరీజు వేస్తున్నామన్నారు. కేవలం బట్టి చదువులకే పరిమితం కాకుండా వారి ఆసక్తులను బట్టి విద్యాభోదన కొనసాగిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చిన్నారులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాల్సిన బాధ్యతా మనందరిపై ఉందన్నారు. మన స్కూల్ లో జరిగే ప్రతి కార్యక్రమం విద్యార్థులలో ప్రతిభ,నైపుణ్యాలను గుర్తించి వారి విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యాభోధన ఉంటుందన్నారు. జవహర్ లాల్ నెహ్రూ విద్యార్థుల పట్ల చూపించే ప్రేమను తెలుపుటకు ఈ బాలల దినోత్సవం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. సరైన విద్యతో మాత్రమే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. అనంతరం ప్రీ ప్రైమరీ విద్యార్థులు యెల్లో కలర్ డే ను 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల విద్యార్థులు ఫుడ్ ఫెస్ట్, ఔట్ డోర్ గేమ్స్ ఆడటం జరగింది. ఈ కార్యక్రమంలో బ్లూ బెల్స్ స్కూల్ టీచర్లు, స్కూల్ టీచర్లు, అధికారులు, స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి చౌరస్తాలో నాథూరామ్ గాడ్సే వర్ధంతి

**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 15 :** స్వాతంత్రం వచ్చిన తర్వాత తొలిసారి ఉరికొయ్యలను ముద్దాడిన గొప్ప దేశభక్తుడు నాథూరామ్ గాడ్సే అని,చింతపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నాథూరామ్ గాడ్సే అభిమాన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. గాడ్సే అభిమానులు మాట్లాడుతూ గాడ్సే గొప్ప స్వాతంత్ర ఉద్యమకారుడు గొప్ప దేశభక్తుడని, మొదట మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి అభిమానించిన వ్యక్తి కానీ అహింస మార్గం ఒక బూటకం అని గ్రహించిన గాడ్సే మహాత్మా గాంధీని హత్య చేయడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ ఎంచుకున్న అహింస పద్ధతి కారణంగానే దేశంలో ఎక్కువమంది చనిపోవడం జరిగిందన్నారు. 1919 ఏప్రిల్ 13న జిలియన్ వాలాబాగ్ సంఘటనవల్ల కొన్ని వేల మంది మరణించడం జరిగిందని, అలాంటి ఘటనకు కారణమైన జెన్నల్ జనరల్ డయ్యర్ ను ఉరితీయాలని దేశ ప్రజలంతా భావిస్తే మహాత్మా గాంధీ ఎలాంటి మద్దతు తెలియజేయలేదని, దేశం ముక్కలు కావలసి వస్తే నా ప్రాణాన్ని అడ్డువేస్తా నా శరీరాన్ని రెండు ముక్కలు చేయండి అని దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో గాంధీ పలికిన పలుకులు వట్టి బూటకమని ఏదేశభక్తుడు దేశాన్ని విభజించడానికి ఒప్పుకోడు కానీ స్వార్థ ప్రయోజనాల కోసం ముస్లింలపై ప్రేమతో ఇక్కడ నెహ్రూని అక్కడ జిన్నా ను అధికార పీఠంలో కూర్చోబెట్టడంకోసం దేశ విభజన కుట్రజరిగిందే తప్ప మరి ఏ ఇతర కారణాలు



కావన్నారు. దేశ విభజన తర్వాత కూడా పాకిస్తాన్లో ఉండిపోయిన హిందువుల ఊచకోతపై ఎలాంటి స్పందన గాంధీ నుండి రాలేదు. హిందువుల ఊచకోతను నియంత్రించలేకపోయారు పైగా విభజనలో భాగంగా పాకిస్థాన్ కు 50 కోట్ల రూపాయలు మన దేశం నుండి ఇవ్వాలని నిరాహార దీక్ష చేపట్టిన మహాత్మా గాంధీ పై దేశభక్తులు తీవ్ర అసహనంతో రగిలిపోయారు. ఇలాంటి అహింసా ముసుగులో దేశ ప్రజలు హింసకు గురికి కారణమవుతున్న మహాత్మా గాంధీ భారతదేశంలో బ్రతికి ఉండే అర్హత లేదని భావించి మునుముందు ఇతనితో దేశానికి దేశంలోని హిందువులకు పెను ప్రమాదమని భావించి ఉరితీస్తారని తెలిసి కూడా హత్య చేయడం జరిగిందని నాథూరామ్ గాడ్సే మరణ వాంగ్మూలంలో ఈ విషయాలు పొందుపరచబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల యాదయ్య, శివర్ల రమేష్ యాదవ్,వెన్నమ్ శేఖర్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మోరవెంకట రమణ,బొడ్డు మహేష్,గజ్జె అభినవ్, కుందేళ్ళ శ్రీశైలం, సోమరాజు ప్రదీప్ కుమార్, రాపర్తి సతీష్,పాలకుర్ల రాజు,వినోద్, ఎల్లెంకి శ్రీనివాస్,మేకల నరసింహ్మా,యాచరపు అంజి,శ్రవణ్,చింటూ,రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**- విద్యుత్తు వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించండి.**

**- ఇంజాపూర్ విద్యుత్తు ఏఈ రాములు**



**తుర్కయంజాల్, శాసనసభ న్యూస్ నవంబర్ 15 :** తొర్రూర్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం శనివారం నాడు చేపడుతున్నందున స్వల్ప వ్యవధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ రాములు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 33/11కెవి సప్తగిరి ఫీడర్ పరిధిలోని సప్తగిరి కాలనీ,విశ్వామిత్ర ఎంక్లేవ్, లక్షయ్ స్కూల్, కొహెడ గ్రామం,ఉప్పరిగూడగ్రామం ,నారాయణ కాలేజ్, వడ్డెరబస్తీ,చైతన్య కాలేజ్,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,అల్లూరి వెంచర్,బృందావనం కాలనీ, కోహెడ కోల్డ్ స్టోరేజ్ లలో శనివారం ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు తోపాటు, మైనర్ మెయింటెనెన్స్ పనుల కార్యక్రమం చేపడుతున్నందున విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని సూచించారు. ఈ విద్యుత్ అంతరాయమునకు వ్యాపారస్తులు, వ్యవసాయ దారులు, ప్రజలు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయాలి: కాసాల జనార్దన్ రెడ్డి

**చండూర్ నవంబర్ 15 (శాసనసభ న్యూస్) :** స్థానిక బిజెపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీ సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి క్రియాశీల సభ్యత్వాలు తీసుకోవాలని,పార్టీకి నిబద్ధులైన కార్యకర్తలతో బూత్ కమిటీలు వేయాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో పార్టీని విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు



యాదగిరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మాదగోని వెంకన్న, బూత్ అధ్యక్షులు ఆవుల అశోక్, యాదవ్, కటుకూరి రామలింగం నాయకులు, సరికొండ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మంగళంపల్లి మంగమ్మ కుటుంబనికి ఆర్థిక సహాయం-ముడిగ ఎర్రన్న

**చండూర్ నవంబర్ 15 (శాసనసభ న్యూస్):** మంగళపల్లి మల్లమ్మ శుక్రవారం ఉదయం చనిపోయిన విషయం తెలుసుకొని చామలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముడిగ ఎర్రన్న, వారి కుటుంబాన్ని పరామర్శించి మల్లమ్మ, పార్థివ దేహానికి పూలమాలవేసి వారి, కుటుంబాన్ని ఓదార్చి వారికి మనో ధైర్యం నింపి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని చెప్పి 30.000 వేల రూపాయలు ఆర్థిక సాయం ముదిగా ఎర్రన్న యాదవ్ చేసారు. వారితో పాటు చామలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కలకొండ వెంకటయ్య, ఉపాధ్యక్షులు పగిళ్ల అంజయ్య, నేర్లకంటి



పాండురయ్య, మంగళపల్లి పెద్ద వెంకటయ్య, మంగళపల్లి దుర్గయ్య, ఆకులపల్లి యాదగిరి, నేర్లకంటి వెంకన్న సాగర సంగం మాజీ ఉపాధ్యక్షుడు, మంగళపల్లి యాదగిరి, కాటం రాంబాబు, నేర్లకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నలభై సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు మొదటి అడుగుపడింది





**చండూర్ నవంబర్ 15 (శాసనసభ న్యూస్) :** మునుగోడు నియోజకవర్గం, నారాయణపూర్ మండలం జనగాం గ్రామంలో అంబేద్కర్ భవన్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఇప్పటికే ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా 6 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మెల్యే కాలనీవాసులకు ఉపయోగ పడే విధంగా కమ్యూనిటీ హాల్ డిజైన్ రూపొందించి ఎస్టిమేషన్ పంపివ్వాలని స్థానిక నాయకులను ఆదేశించారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అయ్యే నిధులను కూడా పూర్తిగా మంజూరు చేయిస్థానాన్ని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు హర్షద్వానాలు వ్యక్తం చేశారు.


# ఓరుగంటి కృష్ణ గౌడ్ మృతి బాధాకరం : వర్త్యవత్ రాజునాయక్



**యాచారం శాసనసభ న్యూస్ (నవంబర్ 14 ) :** ఓరుగంటి కృష్ణ గౌడ్ మృతి చెందడం అత్యంత బాధాకరమని నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్ అన్నారు. యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన ఓరుగంటి కృష్ణ గౌడ్ అనారోగ్యం కారణంగా గురువారం మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజునాయక్ కృష్ణ గౌడ్ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కృష్ణ గౌడ్ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. బల్ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొండాపురం శ్రీశైలం, గ్రామస్థులు, తదితరులున్నారు.

# సాయి సన్నిధిలో ఘనంగా"కార్తీకపౌర్ణమి" వేడుకలు





**చితపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 15 :** రెండవ శిరిడీగా పేరు ప్రఖ్యాతులుగాంచిన చింతపల్లి సాయినాథుని సన్నిధి కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమై విరాజిల్లుతోంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా 15 తేది శుక్రవారం ఉదయం 9 గంటలకు సామూహిక "సత్యనారాయణస్వామి వ్రతం" 11.30 నిమిషాలకు సాయినాథునికి "పంచామృతాభిషేకం", సాయంత్రం 6.30 నుండి మహా శివునికి రుద్రాభిషేకం అనంతరం కార్తీక దీపాలంకరణ, "కోటివత్తులతో దీపోత్సవం" జరిపించడం జరిగిందని, కార్యక్రమానికి మహిళలు హాజరై కార్తీకదీపాలు వెలిగించారని తెలిపారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ ధనుంజయ సతీ సమేతంగా కార్తీక పౌర్ణమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# యువజన నాయకుడు వల్లంల సంతోష్ ధాతృత్వం.

- సొంత ఖర్చులతో యరగండ్లపల్లి మహిళలకు కోలాటంలో శిక్షణ
- రూ.41వేలతో మహిళలకు ప్రత్యేక కార్యక్రమం

## సంతోష్ యాదవ్‌ను సన్మానించిన మహిళలు





**శాసన సభ ప్రతినిధి,( పోలగోని రాజేష్ గౌడ్) :** తన నియోజకవర్గంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా చేయడమే తన లక్ష్యమని సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ అన్నారు. మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామానికి చెందిన మహిళలకు సంతోష్ యాదవ్ తన సొంత ఖర్చులతో కోలాటంలో శిక్షణ ఇప్పిస్తున్నారు. ఈ శిక్షణకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని మాట ఇచ్చిన సంతోష్ యాదవ్.. అందులో భాగంగా రూ. 41 వేల రూపాయల ను మహిళలకు అందజేశారు. ఈ సందర్భం గా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ కళలను కాపాడేందుకు తన శాయాశక్తులా కృషి చేస్తానని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కోలాటం సహా ఇతర ఆటలు, పాటలు ఎంతో రమణీయంగా ఉంటాయని తెలిపారు. పల్లె వాతావరణం, జానపద పాటలు కోలాటంలో ఇమిడి ఉంటాయని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన మహిళలు కోలాటం నేర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. వివిధ రంగాల్లో మహిళలను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధి చెందడమే




లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు మహిళల ఆశీర్వాదం తనకు ఉండాలని కోరారు. అనంతరం సంతోష్ యాదవ్ ను గ్రామానికి చెందిన మహిళలు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# గీత వృత్తి ప్రమాదకరమైన వృత్తి

**గీత కార్మికులు చాలా జాగ్రత్తగా తమ వృత్తిని కొనసాగించాలి**

**బెల్ట్ షాపుల నిర్మూలన వల్ల గీత కార్మికులకు ఉపాధి పెరిగింది**


**కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**చండూర్ నవంబర్ 15 (శాసనసభ న్యూస్) :** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గౌడ సోదరులకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రమాదవశాత్తు తాడిచెట్టు నుండి కింద పడిపోకుండా గౌడ్ అన్నల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కిట్లను పంపిణీ చేస్తుంది. దాంట్లో భాగంగానే శుక్రవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేశారు. మొదటి విడతగా 200 కిట్ల పంపిణీ జరిగింది.

# డీఎంహెచ్‌వో అనుమతులు బుట్టదాఖలు

- అనధికార భవనంలో ఆస్పత్రికి ఏర్పాటుకు సన్నాహాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- తుర్కయంజాల్‌లో అధికారుల నిర్లక్ష్యం
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేటు ఆస్పత్రులు
- ప్రమాణాలకు తిలోదకాలు... నిబంధనలు బుట్టదాఖలు




**తుర్కయంజాల్,నవంబర్ 15,(శాసన సభ ) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేటు ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి. వీధికో ఆస్పత్రి వెలుస్తోంది. అడ్డదిడ్డంగా కట్టిన బహుళ అంతస్తుల భవనాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి ప్రమాద నివారణ చర్యలు లేకుండా జనావసాల మధ్యనే ఆస్పత్రులను నెలకొల్పుతున్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు అభ్యంతరం చెప్పినా పట్టించుకునేవారే లేరనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు కనీస తనఖీలు సైతంచేయకుండా అనుమతులు ఇవ్వడంపై పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 21 వార్డులోని శ్రీరామ్‌నగర్ కాలనీలో ఓ ప్రైవేటు ఆస్పత్రి ఏర్పాటుకు యాజమాన్యం ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఆస్పత్రి ఏర్పాటులో నిబంధనల అమలును తుంగలో తొక్కడం ఆందోళన కలిగిస్తోంది. ఆస్పత్రులకు, ప్రజలు నివసించే ఇళ్లకు తేడా లేకుండా పోతోందన్న విమర్శలు వస్తున్నాయి. పట్టణ నడిబొడ్డున ఎలాంటి అనుమతుల్లేకుండా మల్టీస్పెషాలిటీ, సూపర్‌స్పెషాలిటీ పేరిట ఆస్పత్రులను ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అస్పత్రులను ప్రజల ఆవాసాలకు దూరంగా.. అన్ని హంగులు కలిగిన విశాలమైన భవనాల్లో ఏర్పాటు చేయాలనేది నిబంధన. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే గదులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సులువుగా తీసుకురావడానికి, లేదా ఇతర అస్పత్రులకు తరలించడానికి విశాలమైన రోడ్లు కలిగిన చోట ఆస్పత్రుల భవనాలు ఉండాలి. అగ్ని ప్రమాదాలు జరకుండా అన్ని రక్షణ ఏర్పాట్లు అందుబాటులో ఉండాలి. ఒక వేళ అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులకు సకాలంలో, సురక్షితంగా బయటకు తీసుకువచ్చేలా, అలాగే మంటలు ఆర్పేందుకు ఫైర్ ఇంజన్లు లోపలికి వచ్చేలా ఆస్పత్రి చుట్టూరా ఖాళీ స్థలం ఉండాలి.కానీ... తుర్కయంజాల్ పట్టణ ప్రాంతంలో, అత్యధికంగా జనసంచారం కలిగిన ప్రాంతంలో వైద్య వ్యాపా రానికి అనువైందిగా భావించిన కొందరు వ్యక్తులు ఆస్పత్రి ఏర్పాటుకు ఎలాంటి అర్హతలేని ఓ భవనంలో ఆస్పత్రి ఏర్పా టుకు మొగ్గు చూపడంపట్ల పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. 21వ వార్డు పరిధి శ్రీరామ్‌నగర్ కాలనీలో మున్సిపాలిటీ నుంచి సిల్ట్ ప్లస్ 3 అనుమతులు తీసుకొని ఓ భవనం నిర్మించారు. అనంతరం మున్సిపాలిటీ నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాత గ్రౌండ్ ఫ్లోర్ మొత్తాన్ని గదులుగా ఏర్పాటు చేశారు. ఇందులో ఎలాంటి పార్కింగ్‌కు చోటు చూపించలేదు. అయినా డీఎంహెచ్‌వో అధికారులు ఆస్పత్రి ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తారని స్థానికులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పట్టణ ప్రణాళిక అధికారులు ఈ భవనాన్ని సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

- శివనామ స్మరణతో భక్తులు 365 ఒత్తులతో దీపారాధన.
- ఆలయ ప్రాంగణం అంతా దీపాలతో సందడే సందడి





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 15 :** కార్తీక పౌర్ణమి రోజు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, శివాలయాల్లో రుద్రాభిషేకం చేయిస్తారు. మట్టి ప్రమిదల్లో 365 వత్తులతో దీపాలను ఆవు నెయ్యితో వెలిగిస్తే సమస్త పాపాలు తొలగిపో తాయని కార్తీక పురాణంలోని గాథలు, ఇతివృత్తాలు, ఉపకథలు చెబుతున్నాయి. శుక్రవారం నాడు కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వర ఆలయ సన్నిధిలో కార్తీక దీపాలు వెలిగించి, మహిళలు శివపార్వతులకు అభిషేకాలు చేశారు. శివాలయంలో పూజలు చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది.కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు ఈశ్వర లింగానికి, అదేవిధంగా ఆంజనేయ స్వామి వారికి, నాగులకు, నవగ్రహాలకు, తులసి కోటకు, రావి చెట్టుకు శివనామ స్మరణ చేస్తూ 365 ఒత్తులతో ఆలయ ప్రాంగణం అంతా దీపాలు వెలిగించి విశేష పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. పిల్ల, పాప, గొడ్డు, గోదా, వ్యాపారాలు, విద్యా, ఉపాధి పాడి పంటలు, కుటుంబం అంతా ఆయురారోగ్యాలతో విలసిల్లాలని పార్వతి పరమేశ్వరులను కోరుకున్నారు. స్వామివారి అభిషేకం, అలంకరణ అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు వేదపండితులు ఆదిత్యని భాస్కర్ శర్మ తీర్థప్రసాదాలు అందించారు. భక్తి పరంపరలో సనాతన ధర్మం ఆచరిస్తే హిందు జీవన విధానంలో మంచి నడవడి ఆరోగ్య సూత్రాలు మానవ జన్మకు సార్ధకత లభిస్తుంది అనడంలో సందేహమే లేదు. హిందూ బంధువులను సంఘటితం చేయడం కోసమే పండుగలు. ఉత్సవాల పేరుతో ప్రతి ఒక్కరు ఐకమత్యంతో మెలుగుతారు.

## మృతురాలి కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటాం

### నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్

### సామ అమృతమ్మ కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం




**యాచారం శాసనసభ న్యూస్ (, నవంబర్ 15 ) :** మృతి చెందిన సామ అమృతమ్మ కుటుంబానికి చేదోడు,వాదోడుగా ఉంటామని నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్ అన్నారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన సామ అమృతమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్ మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమృతమ్మ మృతి అత్యంత బాధాకరమని అన్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారు ఎవ్వరూ కూడా అధైర్య పడొద్దని తమ వంతుగా అండగా నిలుస్తామని చెప్పారు. కష్టాల్లో,ఆపదలో ఉన్నవారికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు ఆపదలో కష్టాల్లో చేదోడు,వాదోడుగా ఉంటానని చెప్పారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాలను మానవతావాధులు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మృతురాలి కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఎవరైనా ఆదుకోవాల న్నారు. మృతురాలి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి చేయూత నివ్వడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. ఆయన వెంట యంజాల చంద్రకాంత్, కొంగరి భిక్షపతి, బుగ్గరాములు, మూలీ రాజు, అరుణ్, గణేష్ నాయక్, తదితరులున్నారు.